నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

మంగళవారం 19 డిసెంబర్ 2023 : పేజీలు 12

## ఆరు సూత్రాలపై విస్తృత ప్రచారం : కాంగ్రెస్ నేత తిరుపాల్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయనున్న ఆరు సూత్రాల పథకంపై విస్తృత ప్రచారం నిర్వహిస్తామని ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కూడా అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుందన్నారు. పులివెందుల అసెంబ్లీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై పీసీసీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి తర్ఫీదు ఇచ్చారన్నారు. ఆ మేరకు కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు ఆయన దశ దిశ నిర్దేశించారన్నారు. ఎన్నికల ప్రచారంలో ఆరు సూత్రాల అమలు ప్రచారానికే అధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి తుపాకుల నూర్ భాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రమేష్, కిసాన్ రైతు సంఘం

మిగతా 2లో




# ముస్లింలను వంచించి మోసం చేస్తున్న వైసిపి ప్రభుత్వం

**-మాజీ ఎమ్మెల్యే అమీర్ బాబు**

**-మైనారిటీలను విస్మరిస్తే ప్రభుత్వంతో పాటు వైసిపి పార్టీ కనుమరుగే**

**-మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి**

**-ఓట్ల కోసం నేడు ముస్లిం మైనార్టీల పాట పాడుకోవడం విడ్డూరం**

**-టిడిపి యువ నాయకులు ప్రసాద్ బాబు**

**-ఏపీలో కానరాని మైనారిటీల సంక్షేమం**

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:**ముస్లిం మైనార్టీలను రాష్ట్ర ప్రభుత్వం వంచించి మోసం చేయడం తగదని మాజీ ఎమ్మెల్యే అమీర్ బాబు అన్నారు. రాయచోటిలో సోమవారం జరిగిన ముస్లింల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం విడిపోయిన తర్వాత ముస్లిం మైనార్టీల అభివృద్ధి నేటికీ కుంటుపడుతుందని అన్నారు. 2014లో మైనార్టీ మంత్రి లేదని ముస్లిం సమాజం గగ్గోలు పెడితే, ప్రస్తుతం మైనార్టీ మంత్రి ఉండి కూడా మైనార్టీ సమాజం కోసం ఏమి చేయలేని స్థితిలో జగన్ ప్రభుత్వంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వంలో నిబంధనలు లేకుండా దుల్హన్ పథకం, విదేశీ విద్యా పథకం అమలు చేశారని ప్రస్తుతం మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి కోర్టుకు వెళ్లిన తరువాత నిబంధనలతో ఈ రెండు పథకాలు అమలు చేసినా పేద ముస్లింలకు పూర్తి స్థాయిలో లబ్ధి జరగడం లేదని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రుణాలు ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వకుండా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ను నిరుపయోగం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వంలో మసీదుల మరమ్మత్తుల కొరకు 36.86కోట్లు కేటాయిస్తే ఈ ప్రభుత్వం కేవలం 86లక్షలు ఖర్చు చేసింది, షాదిఖానాల నిర్మాణం కొరకు 86.28కోట్లు కేటాయిస్తే ఈ ప్రభుత్వంలో ఊసే లేదు, అనేక మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల కొరకు స్థలం, నిధులు కేటాయించారని ప్రస్తుత ప్రభుత్వంలో వాటి ఊసే లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రాయచోటి మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అప్పటి ప్రభుత్వం అధికారాన్ని దూరం చేసి అభివృద్ధి చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధిని

మిగతా 2లో

## సమస్య పరిష్కరించుకుంటే సమ్మె ఆగదు



వివరాలు 3లో



## మైనారిటీలను విస్మరిస్తే వారి భవిష్యత్తు ప్రశ్నార్థకమే!

## అభివృద్ధి పరుగులలో సింహాద్రిపురం

వివరాలు 4లో



## ఎమ్మెల్యే మేడాపై దుష్ప్రచారంపై యస్పికి ఫిర్యాదు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట ఎమ్మెల్యే మేడాపై చంద్రబాబును కలిసినట్లు సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేసిన నందలూరు మండలం టంగుటూరుకు చెందిన ఈశ్వరయ్యపై యం యల్ ఏ మేడా మల్లి కార్జున రెడ్డీ తనమీద తప్పుడు ప్రచారం చేస్తున్నాడంటూ తక్షణం అతనిపై చర్యలు తీసుకొవాలని ఎస్పీ, డిఎస్పీకి పిర్యాదు చేసి నట్టు తెలిపారు.

## విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శనతో విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందుతాయి




**సంబేపల్లి మేజర్ న్యూస్:** విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడానికి విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శన తోడ్పడుతుందని ప్రధానోపాధ్యా యులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. సోమవారం ఉదయం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శన (సైన్స్ ఫెయిర్)లో భాగంగా పాఠశాలలో వివిధ రకాల ప్రాజెక్టుల నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి, సృజనాత్మక ఆలోచనలు పెంపొందించడానికి, విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికి, పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ప్రాజెక్టుల ప్రదర్శన దోహదపడుతుందన్నారు. అనంతరం జిల్లా సైన్స్ ఆఫీసర్ మార్ల ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టుల్లో ఉత్తమమైన 3 ప్రాజెక్టులను మండల స్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శన పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ఉమాదేవి, రవిశంకర్, రెడ్డి శేఖర్, రామయ్య ,నబి రసూల్, ఉపాధ్యాయులు విజయ సారధి రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సభకు తరలి రండి

### -టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు పిలుపు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మేజర్ న్యూస్: రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి అరాచక పాలనను కొనసాగిస్తున్న నేపథ్యంలో ప్రజలను యువతను చైతన్యవంతం చేసేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్ర ఈనెల 20న ముగింపు సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలిరావాలని టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ యువగలం పాదయాత్ర ముగింపు సభ విజయనగరం జిల్లాలోని నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలోని భూమాత లేఅవుట్ లో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందేనన్నారు. ఈ సభకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర శాఖ రాష్ట్ర నలుమూలల నుండి ఉచిత రైలు సౌకర్యాన్ని కల్పించిందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం ప్రజలకు రైలు సౌకర్యం అందుబాటులో ఉంటుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త నారా లోకేష్ యువగలం పాదయాత్ర ముగింపు సభకు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైలు ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ కు 9:45 నిమిషాలకు వస్తుంది. కావున కార్యకర్తలు అభిమానులు 9 గంటలకు రైల్వే స్టేషన్కు రావలసిందిగా మనవి. తెలుగుదేశం పార్టీ శ్రేణులకు భోజన సదుపాయం రాష్ట్ర పార్టీ శాఖ ఏర్పాటు చేసిందని తెలిపారు.



# కోలాటం వేయడం ఆరోగ్యానికి మంచిది

### - టీటీడీ భజన మండలి సభ్యులు స్వామి రంగయ్య



**దువ్వూరు, మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాలలో చాలామంది హరి భజన కోలాటం నేర్చుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిదని అలాగే దేవుని మాటలతో ప్రతిరోజు రెండు గంటలు దేవుని తలుచుకున్న వారం అవుతామని తిరుమల తిరుపతి దేవస్థానం భజన మండలి సభ్యులు స్వామి రంగయ్య పేర్కొన్నారు. సోమవారము దువ్వూరు మండల పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామంలో నేర్చుకుంటున్న కోలాట బృందములను తిరుపతి నుంచి ముగ్గురు భజన బృందం సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో భజన బృందం సభ్యులు స్వామి రంగయ్య మాట్లాడుతూ చిన్న సింగన పల్లె గ్రామంలో సుమారు 120 మంది సభ్యులు కోలాటం నేర్చుకోవడం నాకు చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు గురువులు రామచంద్రయ్య, నాగార్జున, సుభాన్ లను ఆయన సన్మానించి అభినందించారు. భారతదేశంలో సంగీతం అంటే చాలామంది ఇష్టపడతారని అటువంటిది కోలాటం ద్వారా మీరు చక్కటి ప్రదర్శన నిర్వహిస్తున్నారని ఆయన కోలాట బృందాన్ని అభినందించారు స్త్రీలు చాలా చక్కగా కోలాటం నేర్చుకుంటున్నారని మీ బృందం తిరుపతి శ్రీశైలం అరుణాచలం వంటి క్షేత్రాలకు తీసుకువెళతామని ఆయన కోలాట బృందం సభ్యులకు తెలిపారు గ్రామ ప్రజలు తిరుపతి నుంచి వచ్చిన బృందం ను అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కోలాటం సభ్యులు పాల్గొన్నారు.

## ఆరు సూత్రాలపై విస్తృత ప్రచారం

**(మొదటి పేజీ తరువాయి)**ఉపాధ్యక్షుడు వెంగళారెడ్డి, సింహాద్రిపురం మండల అధ్యక్షులు శివ మరి కొంతమంది నాయకులను కలుపుకొని ప్రచారం సాగించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, రూ.500 లకే వంట గ్యాస్ సిలిండర్, రూ.3 లక్షల వరకు రైతు రుణమాఫీ, ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.1500 లు చొప్పున ఆర్థిక సాయం, కడపకు ఉక్కు పరిశ్రమ తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు, మీడియా చైర్మన్ తులసిరెడ్డి, రాయలసీమ ఇంచార్జ్ జంగా గౌతం, డిసిసి ప్రెసిడెంట్ గుండ్లకుంట శ్రీరాములు, పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ కన్వీనర్ నజీర్ అహ్మద్ ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ మేనిఫెస్టో పై విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తిరుపాల్ రెడ్డి వెల్లడించారు.





## ముస్లింలను వంచించి మోసం చేస్తున్న వైసిపి ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)**దూరం చేసి అధికారాన్ని దగ్గరకు చేసిందని దీనివలన ఎవరికి ఉపయోగం జరిగిందని అన్నారు. ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఒక ముస్లింకు ఇచ్చి మైనార్టీ సమాజానికి జరిగిన ఉపయోగం ఏంటని, వారి కుటుంబం అధికారాన్ని ఉపయోగించుకోవడానికి తప్పా ఒక ముస్లిం మైనార్టీకి కూడా ఈయన వల్ల ఏమీ ఒరగలేదని దుయ్యబట్టారు. పదవుల కన్నా సమాజ శ్రేయస్సు, సమగ్రత, సమగ్రాభివృద్ధి ముఖ్యమని, ఒక్క మాటలో చెప్పాలంటే సంక్షేమం సంక్షోభంలో కూరుకుపోయింది అని అన్నారు. రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు ప్రసాద్ బాబు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలపై దాదాపు 90 కి పైగా దాడులు జరగడం విస్మయానికి గురిచేస్తోంది అని అన్నారు. అలాగే 2019వ సంవత్సరంలో బూటకాపు హామీలతో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింలకు దుల్హన్ పథకం అమలులో మోసం, విదేశీ విద్య పథకం అమలులో మోసం, మైనార్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయడంలో మోసం, మదరసా బోర్డు ఏర్పాటు చేయడంలో మోసం, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేయడంలో మోసం, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణలో నిర్లక్ష్యంతో పాటు వక్ఫ్ ఆస్తులను హరించి వేయడం, ఇమామ్ మౌజన్ లకు ఇళ్ళు నిర్మించి ఇస్తానని మోసం, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వకుండా మోసం చేయడంతో పాటు కార్పొరేషన్ ను నిర్వీర్యం చేయడం, ఉర్దూ భాషాభివృద్ధి అమలులో నిర్లక్ష్యం, ముస్లింలపై దాడులు, ముస్లిం బాలికలపై అత్యాచారాలు, ముస్లింల వ్యక్తిగత ఆస్తులను ఆక్రమించి ఇబ్బందులకు గురి చేయడం, ముస్లింలపై అక్రమ పోలీసు కేసులు నమోదు చేయడం, ప్రజా సంఘాలను నిర్వీర్యం చేయడం ఇలా ఎన్నో రకాలుగా ముస్లింలను వంచన చేస్తూ ముస్లింలను మోసం చేస్తూ వస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి జనసేన పార్టీలు పొత్తు వల్ల టిడిపి అధికారంలోకి రావడం తద్యమన్నారు. మాజీ మంత్రి ఆ రాజగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగువాసి పాలకొండ రాయుడు అనేక సేవలు చేశారని వారు అన్నారు. రాజెంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ...వైకాపా రాయచోటిలో వైఎస్సార్ పార్టీ గెలిచిందంటే మైనార్టీల బిక్ష అన్నారు. కానీరాయచోటలో మైనార్టీల కోసం వైకాపా నాయకులు మాయమాటలు చెప్పి మైనార్టీలు నటించడం ముంచారన్నారు. కావున రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీ విద్యానికే కృషి చేయాలి అన్నారు. అనంతరం రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం రాష్ట్రంలోని రాయచోటి నియోజకవర్గం మొదటి స్థానంలో ఉంది అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తిరిగి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ సమావేశంలో బోనమల ఖాదరవల్లి,రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి వతన్ నిసార్, నియోజకవర్గం టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు వతన్ సలీం, జిల్లా మైనార్టీ నేత ఇర్షాద్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందాదుల్లా,మాజీ మండల అధ్యక్షుడు ఖాదర్ బాష, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## టీడీపీలో పలువురు చేరిక

దువ్వూరు,మేజర్ న్యూస్: దువ్వూరు మండలంలోని మాచనపల్లె గ్రామానికి చెందిన వైకాపా నుండి తెలుగుదేశం పార్టీ లో పలువురు మైదుకూరు టిడిపి ఇన్‌ఛార్జ్, మాజీ టిటిడి చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో చేరారు. సుధాకర్ యాదవ్ పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువ వేసారు.సోమవారం ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారని, అభివృద్ధిలేదు,ఉద్యోగ, ఉపాధి లేదు, ప్రజలపై బాదుడే బాదుడు,పన్నులభారం ఈ ప్రభుత్వం చేస్తుందని ప్రజలే త్వరలో బుద్ది చెపుతారని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు, టిడిపి పార్టీపై ఉన్న నమ్మకంపై పార్టీలోచేరిన వారందరికీ నేను ఎప్పుడూ అండగా ఉంటానన్నారు. పార్టీలో చేరిన వారందరూ రాబోవు ఎన్నికలలో కష్ట పడి పని చేసి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గా నన్ను గెలిపిస్తే వచ్చేది మన టిడిపి ప్రభుత్వం కాబట్టి నేను కూడా ఈరోజు ఎవరైతే పార్టీ కోసం, నాకోసం కష్ట పడతారో వారికి పార్టీతోపాటు నేను అన్నివిధాలుగా, అన్నికాలాలుగా మీకు సహాయ సహకారాలుతో పాటు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పార్టీ లో చేరినవారు మాజీ సర్పంచ్ యం. వెంకటరమణ,ఆయన అనుచర వర్గం చేరారు. మండల టిడిపి అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణా రెడ్డి, రైతునియోజకవర్గ అధ్యక్షులు కారపురెడ్డి సంజీవరెడ్డి, సాకాం రామసుబ్బారెడ్డి, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ములకలచెరువు ఎంపీడీవోగా పోలప్ప బాధ్యతలు ..



ములకలచెరువు,మేజర్ న్యూస్: ములకల చెరువు మండల అభివృద్ధి అధికారిగా కే. పోలప్ప బాధ్యతలు స్వీకరించారు.ఈయన సెప్టెంబర్ నెలలో ఇక్కడే ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టి సెలవు పై వెళ్ళటంతో ఎంపీడీవో అశ్విని బాధ్యతలు స్వీకరించిన అనంతరం సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోలప్ప తిరిగి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపీపీ సాయిలీల ఉమా మహేష్ లు ఎంపీడీవో పోలప్పను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి మండల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని ఆయన ఆశయ సాధన కనుగుణంగా మండల అభివృద్ధిలో తమ వంతు సహకారం అందించాలని కోరారు. మండల అభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషిచేస్తానని ఇందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కోరారు.

## అంగన్వాడి ఉద్యోగస్తుల జీతాలు వెంటనే పెంచాలి



రాయచోటి, మేజర్ న్యూస్: గత ఏడు రోజుల నుండి అంగన్వాడి ఉద్యోగస్తులు ధర్నా చేస్తున్న కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమని అన్నమయ్య డిసిసి మైనార్టీ అధ్యక్షుడు అలీ ఖాన్, జిల్లా సెక్రటరీ యహియాబాష , జిల్లా ఉపాధ్యక్షుడు దర్బార్ భాష లు అన్నారు. పట్టణంలో నిన్న జరిగిన అంగన్వాడి టీచర్ల ధర్నాకు వారు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎంతో కష్టపడి పిల్లలకు చదువులు చెబుతున్న అంగన్వాడి ఉద్యోగస్తులకు కేవలం రూ. 7000/- లు జీతాలు ఇవ్వడం చాలా అన్యాయమని ప్రభుత్వంపై వారు ఈ సందర్భంగా మండిపడ్డారు. కాబట్టి తక్షణం రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగస్తుల సమస్యలను గుర్తించి రూ. 15000/- నుండి రూ.20,000 /-వరకు జీతాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## పొద్దుటూరు ఎస్.సి.సి.ఎం జయలక్ష్మికి అభినందన

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ మెంబర్ సి. వి. జయలక్ష్మి ని గుంతకల్ డివిజన్ రైల్వే మెంబర్ వై. షామీర్ బాష అభినందించారు. ఇటీవలే ప్రొద్దుటూరు కు చెందిన మహిళా న్యాయవాది, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కోశాధికారి సి. వి. జయలక్ష్మి ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ మెంబర్ గా నియమితులైన విషయం విధితమే. ఈ సందర్భంగా సోమవారం ఆమెను కలిసిన షామీర్ బాష పుష్పగుచ్చం అందజేసి అభినందించారు.



# మైనారిటీలను విస్మరిస్తే వారి భవిష్యత్తు ప్రశ్నార్థకమే!

-ఓట్ల కోసం నేడు ముస్లిం మైనార్టీల రాగం అందుకోవడం విడ్డూరంలి

-ఏపీలో మైనారిటీల సంక్షేమం సంక్షోభంలో కూరుకుపోయిందిలి

-మైనారిటీ హక్కుల కోసం అనునిత్యం పోరాటం : యం.హెచ్.పి.యస్.



రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ : డిసెంబర్ 18 మైనారిటీ హక్కుల దినోత్సవం సందర్భంగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు ఫారూక్ షిబ్లీ సూచనల మేరకు రాయచోటిలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మన రాష్ట్రంలో ముస్లింల స్థితిగతులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం విడిపోయిన తర్వాత ముస్లిం మైనార్టీల అభివృద్ధి నేటికీ కుంటుపడుతుందని అన్నారు. 2014లో మైనార్టీ మంత్రి లేదని ముస్లిం సమాజం గగ్గోలు పెడితే, ప్రస్తుతం మైనార్టీ మంత్రి ఉండి కూడా మైనార్టీ సమాజం కోసం ఏమి చేయలేని పరిస్థితులు జగన్ ప్రభుత్వంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వంలో నిబంధనలు లేకుండా దుల్హన్ పథకం, విదేశీ విద్యా పథకం అమలు చేశారని ప్రస్తుతం మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి కోర్టుకు వెళ్లిన తరువాత నిబంధనలతో ఈ రెండు పథకాలు అమలు చేసినా పేద ముస్లింలకు పూర్తి స్థాయిలో లబ్ది జరగడం లేదని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రుణాలు ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వకుండా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ను నిరుపయోగం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వంలో మసీదుల మరమ్మత్తుల కొరకు 36.86కోట్లు కేటాయిస్తే ఈ ప్రభుత్వం కేవలం 86లక్షలు ఖర్చు చేసింది, షాదిఖానాల నిర్మాణం కొరకు 86.28కోట్లు కేటాయిస్తే ఈ ప్రభుత్వంలో ఊసే లేదు, అనేక మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల కొరకు స్థలం, నిధులు కేటాయించారని ప్రస్తుత ప్రభుత్వంలో వాటి ఊసే లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అధికారాన్ని దూరం చేసి అభివృద్ధి చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధిని దూరం చేసి అధికారాన్ని దగ్గరకు చేసిందని దీనివలన ఎవరికి ఉపయోగం జరిగిందని అన్నారు. ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఒక ముస్లింకు ఇచ్చి మైనార్టీ సమాజానికి జరిగిన ఉపయోగం ఏంటని, వారి కుటుంబం అధికారాన్ని ఉపయోగించుకోవడానికి తప్పా ఒక ముస్లిం మైనార్టీకి కూడా ఈయన వల్ల ఏమీ ఒరగలేదని దుయ్యబట్టారు. పదవుల కన్నా సమాజ శ్రేయస్సు, సమగ్రత, సమగ్రాభివృద్ధి ముఖ్యమని, ఒక్క మాటలో చెప్పాలంటే సంక్షేమం సంక్షోభంలో కూరుకుపోయింది మరోవైపు ముస్లిం మైనార్టీలపై దాదాపు 90 కి పైగా దాడులు జరగడం విస్మయానికి గురిచేస్తోంది అని అన్నారు. అలాగే 2019వ సంవత్సరంలో బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింలకు దుల్హన్ పథకం అమలులో మోసం, విదేశీ విద్య పథకం అమలులో మోసం, మైనార్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయడంలో మోసం, మదరాసా బోర్డు ఏర్పాటు చేయడంలో మోసం, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేయడంలో మోసం, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణలో నిర్లక్ష్యంతో పాటు వక్ఫ్ ఆస్తులను హరించి వేయడం, ఇమామ్ %ఁ% మౌజన్ లకు ఇళ్ళు నిర్మించి ఇస్తానని మోసం, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వకుండా మోసం చేయడంతో పాటు కార్పొరేషన్ ను నిర్వీర్యం చేయడం, ఉర్దూ భాషాభివృద్ధి అమలులో నిర్లక్ష్యం, ముస్లింలపై దాడులు, ముస్లిం బాలికలపై అత్యాచారాలు, ముస్లింల వ్యక్తిగత ఆస్తులను ఆక్రమించి ఇబ్బందులకు గురి చేయడం, ముస్లింలపై అక్రమ పోలీసు కేసులు నమోదు చేయడం, ప్రజా సంఘాలను నిర్వీర్యం చేయడం ఇలా ఎన్నో రకాలుగా ముస్లింలను వంచన చేస్తూ ముస్లింలను మోసం చేస్తూ వస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవన్నీ మరచి నేడు రాజకీయ నాయకులు ఎన్నికలు దగ్గరపడుతుండటంతో మళ్ళీ ముస్లిం రాగాన్ని అందుకుంటున్నారని ఎద్దేవ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో సగీర్, ఇమ్రాన్, మస్తాన్, చాలాక్ అమీర్, అమీర్ జాన్, ఆసిఫ్, అష్రఫ్, వసీం, ముక్తియార్, పలువురు సమితి సభ్యులు పాల్గొన్నారు.

# సమస్య పరిష్కరించుకుంటే సమ్మె ఆగదు



జమ్మలమడుగు మేజర్ న్యూస్:ఏఐటీయూసీ పట్టణ ఉపాధ్యక్షులు ప్రసాద్ అంగన్వాడి యూనియన్ నాయకులు లక్ష్మీదేవి కులాయమ్మ నాగలక్ష్మి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె ఆగదని వారు హెచ్చరించారు.సోమవారం ఏడవ రోజున అంగన్వాడీలు సమ్మెను కొనసాగించారు ఎంపీడీవో ఆవరణంలోని పలు ఆఫీసులలో భిక్షాటన చేసి నిరసన తెలిపారు అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన చేసి ఆర్డీవో శ్రీనివాసులు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగనవాడిలో కొత్తగా ఏమీ అడగలేదని గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇవ్వాలని వారు చెప్పింది వాటిని అడుగుతున్నామని తప్పితే గొంతెమ్మ కోరికలు ఏమి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షల వరకు ఇవ్వాలని రిటైర్మెంట్ తర్వాత జీతంలో మేము బ్రతకడానికి ముసలితనంలో జీతంలో సగం ఇవ్వాలని అడుగుతున్నామే తప్ప ప్రభుత్వాన్ని ఏ విధంగా ఇబ్బంది పెట్టే పరిస్థితి అంగన్వాడీలు కాదని వారన్నారు ప్రభుత్వ పెద్దలు యూనియన్ నాయకులను చర్చలకు పిలిచి తాము చెప్పినట్లే వినాలని చెప్పడం సరైన పద్ధతి కాదని మేము పట్టిన కుందేళ్లకు మూడే కాళ్లు అన్నట్లుగా ఇవాళ అధికార పెద్దలు అనడం సరైన పద్ధతి కాదు వెంటనే న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మె మరింత ఉధృతం చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటీయూ పట్టణ కార్యదర్శి దాసరి విజయ్ ఏఐటీయూసీ నాయకులు ఓబులేసు రామలక్ష్మి ఇందిరా సుగుణ రవణమ్మ బాల సిద్దమ్మ ప్రసన్న దాదాపు మూడు మండలాల అంగన్వాడీల కార్యకర్తలు వర్కర్లు పాల్గొనడం జరిగింది

# రాష్ట్రానికి టిడిపి అవసరం ఉంది

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రానికి టిడిపి అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తెలిపారు. బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 37 వరోజు సోమవారం ఆయన మున్సిపల్ పరిధిలోని 34 వార్డ్ నందు తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన ముందస్తు మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి చంద్రబాబు నాయుడు గారిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట కొండయ్య, నాగముని రెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు, ధనిరెడ్డి రామచంద్రా రెడ్డి, టప్పా మహబూబ్ బాషా, అర్కటవేముల కృష్ణ రెడ్డి, వంగల నారాయణ రెడ్డి స్థానిక నాయకులు వెంకట సుబ్బమ్మ, వద్ది బాలుడు, మదార్, మల్లిఖార్జున, వద్ది ఓబులేసు, రాఘవేంద్ర, భరత్, శివ, ప్రశాంత్, నవీన్, సునీల్, కిషోర్, దినేష్, రవి, అమీర్, ఖాజా, అశోక్, సురేంద్ర వార్డ్ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





## సందిగ్ధ షార్ట్ ఫిలింను - ప్రొడ్యూసర్ మంజునాథ రెడ్డి క్లాప్ కొట్టి ప్రారంభం

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** ఫిలింహలిక్స్ స్టూడియోస్ హిమశ్రీ ప్రొడక్షన్ వారుసమర్పించు సందిగ్ధ షార్ట్ ఫిలింను మా ఊరి సినిమా ప్రొడ్యూసర్ మంజునాథరెడ్డి క్లాప్ కొట్టి సోమవారం ప్రారంభించారు. వాటిలో భాగంగా ప్రొడ్యూసర్ హరి, డైరెక్టర్ మునివర్ధన్ ఆధ్వర్యంలో లఘు చిత్రం నిర్మిస్తున్నారు. ఈసందర్భంగా సోమవారం రంగనాథ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నటిస్తున్న నటీనటులు మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మురళి ,పఠాన్, జయరాం రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, 99 యూట్యూబ్ నాని, డిఓపి చాను, నటిమనులు హరిత, అను, తదితరులు ఈ లఘు చిత్రంలో నటిస్తున్నట్లు ప్రొడ్యూసర్ హరి, డైరెక్టర్ మునివర్ధన్ తెలిపారు. ఈ లఘుచిత్రాన్ని వారం రోజుల లోపల పూర్తి చేస్తామని తెలిపారు. కెమెరామెన్లు సహాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలు ప్రారంభం



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్** :రాజంపేటలోని బిజెపి కార్యాలయం ఆవరణంలో అన్నమ య్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ ప్రారంభించారు ఈ పోటీలకు రాజంపేట పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల నుంచి 15 జట్లు కబడ్డీ క్రీడాకారులు హాజరై తోటి క్రీడాకారులతో తెలపడ్డారు ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి క్రీడాకారులను వెలికి తీసేందుకు బిజెపి ప్రభుత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు ఇందుకోసం 3400 కోట్లు రూపాయలను కేటాయించడం జరిగిందని చెప్పారు 2014లో అప్పుడున్న ప్రభుత్వాలు క్రీడల కోసం కేవలం 874 కోట్లు కేటాయిస్తే ప్రస్తుతం ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వంలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందుకు నాలుగు రెట్లు పెంచి 3400 కోట్లు రూపాయలు కేటాయించడం చూస్తే ఆయనకు గ్రామీణ క్రీడల పట్ల క్రీడాకారుల పట్ల ఎంత శ్రద్ధ ఉందో స్పష్టంగా అర్థమవుతుందని వివరించారు ప్రధానమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం ప్రకారం ప్రస్తుతం భారతదేశ వ్యాప్తంగా పారా క్రీడల్లో 111 పథకాలు ఏషియన్ క్రీడల్లో 107 పథకాలు 28 స్వర్ణ పథకాలు మన క్రీడాకారులు కైవసం చేసుకున్నారు అని చెప్పారు అంతేకాకుండా ప్రతి సంవత్సరం గ్రామీణ ప్రాంతాల నుంచి 3,000 మంది క్రీడాకారులను వెలికి తీసి వారికి అంతర్జాతీయ క్రీడాకారులతో దీటుగా రాణించేలా అంతర్జాతీయ క్రీడా నైపుణ్య సంస్థల ద్వారా ప్రత్యక్ష ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారని చెప్పారు ఇందులో చాలామంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న యువకులకు విద్య అబ్బక పోవచ్చునని గుర్తించిన నరేంద్ర మోడీ గ్రామీణ యువకుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కేలో నమో కబడ్డీ పోటీలను నిర్వహించి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని జాతీయ స్థాయి పోటీలకు పంపించి క్రీడలు పట్ల ప్రోత్సహిస్తున్నారని చెప్పారు దీంతో మంచి పథకాలను సాధించిన గ్రామీణ క్రీడాకారులు ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో మంచి ఉద్యోగాలు కూడా సాధిస్తున్నారని చెప్పారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు జిల్లా ఉపాధ్యక్షులు వై సురేష్ రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ అసెంబ్లీ ఇన్చార్జ రామ్ జగదీష్ స్వామి బిజెపి కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ వెంకటరామ్ రాజు రాజంపేట అసెంబ్లీ కో కన్వీనర్ డాక్టర్ అరిగె రాంప్రసాద్ జిల్లా కార్యదర్శి సమ్మెట నరేందర్ రాజు మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ, డాక్టర్ తోటరామయ్య పెద్ద ఎత్తున బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీమా పత్రాల పంపిణీ

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్** :మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు నందు గల వాలంటీర్లు సచివాల సిబ్బంది గృహసారథులు మరియు సచివాలయ కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు 200 మందికి( ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు సహజ మరణానికి రెండు లక్షల రూపాయలు) వచ్చేలా ఇన్సూరెన్స్ బాండ్లను వైయస్సార్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి నరసింహారెడ్డి తయారు చేపించిన 2024 సంవత్సర సంక్షేమ పథకాలు మరియు ప్రొద్దుటూరు అభివృద్ధి పనుల తో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, ఒకటో వార్డ్ కౌన్సిలర్ పందిటి సరోజా, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, పట్టణ అధ్యక్షురాలు కోనేటి సునంద, బొల్లవరం వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గోన ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సౌరి సుభాష్ రెడ్డి, వైసీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి గుడి ప్రారంభోత్సవంలో టిడిపి ప్రముఖులు





**సింహాద్రిపురం మేజర్ న్యూస్:** పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం గురిజాల గ్రామం లో నూతనంగా ఏర్పాటుచేసిన గంగమ్మ తల్లి గుడి ప్రారంభో త్సవం మరియు సీతారాముల కల్యాణ మహోత్సవం లో పులివెందుల నియోజకవర్గం ఇంచార్జి మారెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి సోదరుడు సింహాద్రిపురం మండల టీడీపీ ఇంచార్జి మారెడ్డి జోగి రెడ్డి లు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా టిడిపి నాయకులను సాదరంగా ఆహ్వానించి వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి మావంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆలయ నిర్వహకులకు తెలియజేస్తూ, అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవానికి కళ్యాణ మహోత్సవంలో పూజలు అందుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పరుగులలో సింహాద్రిపురం

**-పల్లెలను నగరాలుగా తీర్చిదిద్దుటలో జగన్ రెడ్డికిసాటి ఎవరు లేరు**
**-చంద్రబాబుకు 2024 లో ప్రతిపక్ష హొదా కూడా లేకుండా ప్రజలే నిర్ణయిస్తారు**
**-సింహాద్రిపురం మండల ఇంచార్జ్ దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి**







**సింహాద్రిపురం మేజర్ న్యూస్:** పులివెందుల నియోజకవర్గం సింహాద్రి పురంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నటువంటి నేపథ్యంలో పల్లెలను నగరాలుగా తీర్చిదిద్దుటలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సాటి ఎవరూ లేరు అని, సింహాద్రిపురం లో వైకాపా ప్రభుత్వం లో ప్రస్తుతం జరుగుతున్నటువంటి అభివృద్ధిలో గత ప్రభుత్వం ఒక్క పైసా కూడా అభివృద్ధిచేసిన దాఖలులేవు అని, చంద్రబాబు నాయుడు 2024లో ప్రతిపక్ష హొదా కూడా లేకుండా ప్రజలే నిర్ణయిస్తారని, ఈ నెలలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పర్యటన ఉన్నటువంటి నేపథ్యం లో సింహాద్రిపురంలో జరుగుతున్న టువంటి అభివృద్ధి పనులను స్వయంగా వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సిద్ధమవుతు న్నాయని సింహాద్రిపురం వైకాపా మండల ఇన్చార్జి దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింహాద్రిపురం లో జరుగుతు న్నటువంటి అభివృద్ధి పనుల విషయాలపై పత్రిక సమాచారాన్ని తెలియజేస్తూ చంద్రబాబు ప్రభుత్వంలో ఉన్న నాయకులకు ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఉన్నటువంటి నాయకులకు ఉన్న తేడా ఏమిటంటే సింహాద్రిపురం గ్రామంలో డెవలప్మెంట్ చూశాక సింహాద్రిపురం లో ఉన్న టిడిపి ప్రభుత్వ హయాంలో కనీసం ఇప్పుడు జరిగినటువంటి అభివృద్ధిలో ఒక్క పైసా భాగం కూడా అభివృద్ధి జరిగిందా అని ప్రజలు గ్రామంలో ఎక్కడ చూసినా మాట్లాడుకోవడం జరుగుతుంది, అంతేకాకుండా పల్లెలను నగరాలుగా తీర్చిదిద్దడంలో జగన్మోహన్ రెడ్డికి సాటి ఎవరులేరు అని ప్రజల మాటలలోని సంతోషంగా ఉందని తెలియజేస్తున్నారు. వీటన్నిటి అభివృద్ధిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరియు పార్లమెంట్ సభ్యులు ఎంపీ అవినాష్ రెడ్డి ప్రోత్సాహం, మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి గ్రామ పెద్దల సూచనలు సలహాలతో కృషి పట్టుదలతో సింహాద్రిపురం రూపురేఖలు మార్చడం జరుగుతోందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పల్లెలను పట్టణాలుగా మార్చాలని ఒక దృఢ సంకల్పంతో స్వయంగా ముఖ్యమంత్రి మీ ఊరికి ఏమి కావాలని అడిగిన వెంటనే అభివృద్ధికి తోడ్పడే ముఖ్యమంత్రిని ఎక్కడైనా చూసామా, ఏ ఊరికి వెళ్లిన డెవలప్మెంట్ లో భాగంగా స్కూళ్లు సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు హాస్పిటల్స్ పార్కులు ప్రతి ఒక్క పేదవాడికి పక్క ఇల్లు ఇంటికి లక్ష రూపాయలు ఆర్థికంగా లబ్ధి పొందే విధంగా సంక్షేమ పథకాలతో అవ్వ తాతలకు పెన్షన్లతో మరియు అనేక పథకాలతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతున్నటువంటి ఇలాంటి వారిని కాక దోచుకోండి పంచుకోండి అని ప్రోత్సహించే నారా చంద్రబాబు నాయుడు2024 లో ప్రతిపక్ష హొదా కూడా లేకుండా ప్రజలే ఓటు ద్వారా చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని శ్రీకాంత్ రెడ్డి తెలియజేశారు.

# మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా త్వరగా కోలుకోవాలి

## - టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం నాయకులు షాజహాన్ బాషా ప్రమాదంలో గాయపడిన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో సోమవారం మదనపల్లి పట్టణం శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం నందు తెలుగు దేశం నాయకులు,కార్యకర్తలు కలిసి షాజహాన్ భాషా పేరుపైన పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా నాదెళ్ల విద్యాసాగర్,బాలు స్వామి,నవీన్ చౌదరిలు మాట్లాడుతూ నిరంతరం నియోజకవర్గంలో ప్రజల శ్రేయస్సు కోసం పరితపించే నాయకుడు, అధికారంలో ఉన్నా,లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే మంచి వ్యక్తి షాజహాన్ బాషా అని కొనియా డారు. ఆయన రోడ్డు ప్రమాదంలో గాయపడడం బాధాకరమని,ఆ భగవంతుడి ఆశీస్సులతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి త్వరగా అడుగు పెట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నాగూర్ వలి,షంషీర్,రఘుపతి నాయుడు,కృష్ణ,అజయ్, వరుణ్,పూలకుంట్ల హరిబాబు,హసీనా,శేఖర్ రెడ్డి,రాయల్ శ్రీరామ్, ప్రసాద్, మల్లి,మల్లికార్జున్ నాయుడు,జాబి, చంద్రమోహన్ నాయుడు,శ్రీనివాసులు,బాలు తదితరులు పాల్గొన్నారు.





# టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పరిశీలించండి

## రైల్వే కోడూరు ఇన్చార్జిని కోరిన గద్దె..

**కడప మేజర్‌న్యూస్ :** తెలుగు దేశం పార్టీ తరుపున రైల్వే కోడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వడంలో తన పేరును పరిశీలించాలని రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి విశ్వనాథ నాయుడు ను న్యాయవాది గద్య చంద్రశేఖర రావు కలిసి కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించమని తనకు అవకాశం కల్పించడానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని విశ్వనాథ నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. తాను గత 30 సంవత్సరాల నుంచి తెలుగుదేశం పార్టీని నమ్ముకుని ఇప్పటికీ పార్టీ కార్యకర్తగానే పసుపు జెండాను మోస్తున్నానని తన పేరును అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా ఖరారు చేయడానికి అధిష్టా నమును ఒప్పించే ప్రయత్నం చేసి తనకు తోడ్పాటును సహాయాన్ని ప్రత్యక్షంగా అందించాలని ఇంచార్జ్ విశ్వనాథ నాయుడుకు న్యాయవాది గద్దె చంద్రశేఖర రావు మొరపెట్టుకున్నారు. తాను ఇప్పటికే రెండు పర్యాయాలు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే టికెట్ కోసం రైల్వే కోడూరు నియోజవర్గానికి ప్రయత్నించానని ఈ విషయంపై గతంలో ఎన్టీఆర్ భవనంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని అలాగే తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యదర్శి లోకేష్ బాబు ని కలిసి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించమని కోరునట్లు న్యాయవాది విశ్వనాథ నాయుడుకు వివరించారు. అప్పటి అభ్యర్థుల పరిశీలనలో తన పేరును పరిశీలించి తగు న్యాయం చేస్తామని అధిష్టానం తనకు హామీ ఇచ్చినట్లు న్యాయవాది విశ్వనాథ నాయుడుకు వివరించారు. రెండు పర్యాయాలు తనకు పార్టీ టికెట్ లభించుక పోవడమే కాకుండా మరి ఎలాంటి అవకాశం కల్పించలేకపోవడంతో తాను అసంతృప్తిని వ్యక్తం చేయకుండా తెలుగు దేశం పార్టీ గెలుపు కోసము తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం ఇప్పటికీ పసుపు జెండాను మోస్తూ సామాన్య కార్యకర్తగా ఉంటున్నారని తెలిపారు. 1991 వ సంవత్సరం నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్తావన ప్రారంభమైందని అప్పటి నుంచి నేటి వరకు టిడిపి కార్యకర్తగానే కొనసాగుతూ పార్టీలోనే ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం వివిధ వర్గాల ప్రజలను పార్టీ వైపు మక్కువ చూపడానికి అనేక పద్ధతుల ద్వారా తాను కృషి చేశానని పేర్కొన్నారు. దినపత్రికలో జర్నలిస్ట్ గా పని చేస్తూ అప్పట్లో తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో సమాచారాన్ని సేకరించి వార్తా కథనాలను దినపత్రికలో వెలువడి విధంగా జర్నలిస్టుగా తన వంతు పాత్రను పోషించానాని రైల్వే కోడూరు ఇన్చార్జి విశ్వనాథ నాయుడుతో న్యాయవాది గద్ద చంద్రశేఖర రావు అన్నారు. అధిష్టానం రెజుమూ ను పరిశీలించి అభ్యర్థుల పేరును ఖరారు చేసే నిర్ణయము పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటారని దానికి మనమందరము కట్టుబడి ఉండాలని పార్టీ బలోపేతానికి, విజయానికి కలిసికట్టుగా ఐక్యతతో సైకితతో కృషి చేయాలని న్యాయవాది గద్దె చంద్రశేఖర రావుకు సూచించారు..

# విగ్రహ ఆవిష్కరణకు మాజీ ఎమ్మెల్యే వరదకు ఆహ్వానం

– జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో జనవరి 7వ తేదీన అనంతపురంలో స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంకు ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు నంద్యాల వరదరాజు రెడ్డిని ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంఘం నాయకు లుఆహ్వానించారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి కార్యాలయంలో ఏపీ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి కలసి విగ్రహ ఆవిష్కరణకు రావాలని ఆహ్వానించారు . వరదరాజు రెడ్డి మాట్లాడు తూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నకు హాజరవుతానని రెడ్డి సంఘం ప్రతినిధులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి తోపాటు రెడ్డి సంఘము సభ్యులు అమ్మిరెడ్డి వెంకటరమణరెడ్డి,ఇరగంరెడ్డి రామకృష్ణ రెడ్డి, ఇరగంరెడ్డి గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీలో పదవుల పండగ

**రాయచోటి , మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లాలో రాజకీయాలు రోజురోజుకు మారుతు న్నాయి. పార్టీలన్నీ ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. అయితే ఇలాంటి పరిస్థితుల్లో డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ కీలక నిర్ణయం తీసుకునీ పార్టీలో కష్టపడి పనిచేసే వారిలో ఉత్సాహం నింపేందుకు సోమవారం పదువుల పంపిణీ చేశారు. ఈ పదవుల పంపిణీలో శర్వాణి ఫారుక్, ప్రతాప్ రెడ్డి, ఆఫ్రిన్, మీనా కుమారి లను జిల్లా ఉపాధ్యక్షులుగాబషీర్ అహ్మద్, చలపతి, యూసుఫ్ అలీ లను జిల్లా సెక్రటరీలు గా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాలను పిసిసి రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీ,



రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ శాంతయ్య, కన్వీనర్ రెడ్డి సాబ్, కోడూరు ఎమ్మెల్యేగా పోటీ చేసిన గోసాల దేవి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ, కాంగ్రెస్‌పార్టీసీనియర్‌నాయకుడుసింగం రామ కృష్ణారెడ్డి ల సమక్షంలో వారికి నియామక పత్రాలు అందించారు.ఈ సందర్భంగా అల్లాబకేష్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నాయి ప్రతి కార్యకర్త ఒక సైనికుడు గా పనిచేసి అధికార పార్టీలను గద్దె దించే వరకు పోరాడి రాహుల్ గాంధీని ప్రధాని కుర్చీలోకూర్చోబెట్టేవరకునిద్రపోకుండా పని చేయాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో రాయచోటి మండల అధ్యక్షులు నూరుల్లా రైల్వే కోడూరు శివకృష్ణ యూత్ కాంగ్రెస్ పుంగనూరు సీనియర్ నాయకులు బాబు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర...




కేంద్ర ప్రభుత్వ పథకాలపై వివరిస్తున్న బిజెపి నాయకులు

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలో సోమవారం వికసిద్భారత్ సంకల్పయాత్ర ములకలచెరువు, పాత ములకలచెరువు పంచాయతీలో నిర్వహించి కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందించే పథకాలను గురించి వివరిస్తూ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పోలప్ప, బిజెపి రాష్ట్ర కోపరేటివ్ కన్వీనర్ సెల్ జాయింట్ కన్వీనర్ బి గోపాల్ రెడ్డి ,అసెంబ్లీ కన్వీనర్ అన్నలదేవి మంగరాజు, మండల అధ్యక్షుడు పి.వి. జయరాంరెడ్డి,జిల్లాఉపాధ్యక్షుడుగోరంట్లరమేష్,యాత్ర కోఆర్డినేటర్ మనోహర్ గౌడ్,కిసాన్‌మోర్చాఅధ్యక్షుడుసుధాకర్,భాస్కర్‌రెడ్డి,వెంకట్ శివ , యువమోర్చా నాయకుడుసోమశేఖర్,ఎంపీపీసాయి లీల ఉమా మహేష్ ,సర్పంచల సంఘం అధ్యక్షుడువిష్ణువర్ధన్ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు మంత్రి సిద్ధారెడ్డి,సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# 23 సంవత్సరాల - పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

– ఉపాధ్యాయులకు ఘన సత్కారం



**పులివెందుల మేజర్ న్యూస్ :** రవీంద్రనాథ్ ఉన్నత పాఠశాల పులివెందుల ప్రాంతంలో ఈ పేరు తెలియని విద్యార్థి ఉండడు ఎందుకంటే కొన్ని లక్షలమంది విద్యార్థులు ఈ పాఠశాల నుంచి పదవ తరగతి ఉత్తీర్ణత పత్రాన్ని అందుకొని ఉన్నత చదువులు చదివి వివిధ రాష్ట్రాలు, దేశాలతో పాటు, ప్రాంతీయంగా ఉంటూ ఉపాధి లో, ఉపాధి కల్పనలో ఉన్నత శిఖరాలను అధిరోహించి పలువురికి ఆదర్శప్రాయంగా నిలిచి జీవనం సాగిస్తున్నారు. అలాంటి విద్యార్థుల చరిత్ర కలిగిన ఉన్నత పాఠశాలగా రవీంద్రనాథ్ ఉన్నత పాఠశాల చరిత్ర కలిగి ఉంది. ఎప్పటినుంచో వైయస్ కుటుంబ సభ్యుల ఆశీస్సులతో ఈ పాఠశాల నడుస్తూ ఉంది. నాటి నుంచి నేటి వరకు ప్రతి సంవత్సరం ఎంతో మంది విద్యార్థులు ఈ పాఠశాల నుంచి ఉన్నత చదువులకు బయటి ప్రాంతాలకు వెళుతున్నారు. అలాంటి ఈ పాంశాల2000-2001 సంవత్సరములో పదవ తరగతి నుంచి బయటికి వెళ్లిన విద్యార్థిని విద్యార్థులు 23 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ద్వారా కలుసుకొని ఆనంద డోలికల్లో మునిగి తేలారు. కల్మషం లేని చిన్ననాటి స్నేహితులు, విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు ఒకరికొకరు కుశల ప్రశ్నలతో ఆలింగనాలతో ఈ కార్యక్రమానికి స్వాగతం పలికారు. పులివెందుల పట్టణంలోని కదిరి రింగ్ రోడ్డు లో ఉన్న విజయ గార్డెన్స్ లో ఈ అపూర్వ కార్యక్రమానికి నాంది పలికారు. ఈ కార్యక్రమంలో ముందుగా రాజా నృత్య కళా నిలయం నుంచి వచ్చిన నృత్య విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి పూర్వ విద్యార్థులు వారిని పరిచయం చేసుకు న్నారు. ఇతర దేశాలు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులతో పాటు ప్రాంతీయంగా ఉన్న వారు కూడా వారు చేస్తున్న వృత్తి తో పాటు జీవన విధానాన్ని ఉపాధ్యాయులకు తోటి స్నేహితు లకు వివరించారు. తమ విద్యార్థులు చేస్తున్న పనులను తెలుసుకొని ఆ ఉపాధ్యాయులు ఆనంద భాష్పాలతో పులకించి పోయారు అనడంలో అతిశయోక్తి లేదు. నాడు తమ ఉపాధ్యాయులు తమ పట్ల చూపించిన శ్రద్ధ నేర్పించిన విద్యాబుద్ధుల వల్ల తాము ఇంత స్థానంలో ఉన్నామని విద్యార్థులు ఉపాధ్యాయుల ముందు ఘనంగా చెప్పుకొచ్చారు. నాటి స్మృతులను నెమరు వేసుకుంటూ తరగతి గదులలో చేసిన చిలిపి చేష్టలతో పాటు వారు చేసిన తప్పులను కూడా ఒకరికొకరు చెప్పుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పించి తాము ఇంతటి వారు అవ్వడానికి కారకులైన ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీయులకు పాదాభివందనాలు చేస్తూ వారిని ఘనంగా సత్కరించారు. తమ విద్యార్థులు చేసిన సత్కారానికి ఉపాధ్యాయులు ఎంతగానో ఆనందపడ్డారు. ఇంకొంతమంది ఏకంగా ఆనందభాష్పాలతోనే విద్యార్థులను ఆశీర్వదించారు. నృత్య ప్రదర్శనలు చేసినటువంటి చిన్నారులకు జ్ఞాపికలతో సత్కరించారు .కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుశల ప్రశ్నలతో సంతోషించడమే కాకుండా చివరగా నృత్యాలు చేస్తూ మిఠాయిలు పంచుకుంటూ గడిపారు. అనంతరం పూర్వ విద్యార్థులలో ఎవరికైనా కష్టాలు వస్తే ఒకరికొకరు అండగా ఉండి ఆ కష్టాలను తీర్చి స్నేహితుల అభివృద్ధికి పాటుపడాలని నిశ్చయించుకున్నారు. ఏది ఏమైనా ఇలాంటి కార్యక్రమాలు జరగడం వల్ల మంచి మంచి ఫలితాలు వస్తాయని అందరి భవిష్యత్తు బాగుంటుందని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.



# జగన్ రెడ్డి ది నియంత పాలన

**దువ్వూరు, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నియంతలా పాలన సాగిస్తున్నారని మైదుకూరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పుట్టాసుధాకర్‌యాదవ్‌అన్నారు.సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద 7వరోజు అంగన్వాడీ కార్యకర్త ల నిరవధిక సమ్మెలో పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొని తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి మీటింగ్ లకు మాత్రం వచ్చిన సమయంలో అక్కాచెల్లెళ్లకు, మా ఆడబిడ్డలు అనే పొగడ్తలు చేస్తుంటారని, ఇప్పుడు అక్క చెల్లెమ్మల గతి ఏమైందని ఆయన అన్నారు. మహిళలకుతెలుగుదేశంపార్టీఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన అన్నారు కార్యక్రమంలోమండలతెలుగుదేశంఅధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణారెడ్డి, నియోజకవర్గతెలుగురైతుఅధ్యక్షులుకారపురెడ్డి సంజీవరెడ్డి, టిడిపి నాయకులు పాపినేనిరాంబాబు,తహోరుహుస్సేన్, గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, కుప్పన్నగారి రామాంజనేయులు రెడ్డి, శెట్టి నాగరాజు, మండల తెలుగు యువత అధ్యక్షులు ఎన్. రాజా శేఖర్ రెడ్డి, హుస్సేన్ షా, రాఘవ, తదితరులు పాల్గొన్నారు.



# నిత్యాన్నదానానికి దాతలు విరాళం



**చక్రాయపేట మేజర్‌న్యూస్:** గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం నిత్యాన్నదానానికి దాతలు విరాళం ఇచ్చినట్లు ఈఓ ముకుందరెడ్డి అన్నారు. సోమవారం కడప నగరానికి చెందిన కె.గంగిరెడ్డి, లక్ష్మిరేఖ దంపతుల కుమారుడు భవేష్ రెడ్డి, కుమార్తె దీప్త రెడ్డిలు రూ. లక్ష 116 లు విరాళం అందజేశారు. అలాగే వీరికి ప్రత్యేక దర్శనం, తీర్థ ప్రసాదాలు, స్వామి వారి చిత్రాపటం, శేషవస్త్రంతో వేద ఆశీర్వచనం పలికినట్లు ఈఓ వెల్లడించారు. దాతలుముందుకువచ్చిగండిక్షేత్రం నిత్యాన్నదానానికి విరాళాలు అంద జేయాలనికోరారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జికి నిర్మాణానికి రంగం సిద్ధం



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని బుడి గుంటపల్లి అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే సంబంధిత అధికారులు పర్యవేక్షణలో వారు పర్యటించి కొలతలను నిర్మాణం చేపట్టినట్లు బుడిగుంటపల్లి సర్పంచ్ దార్ల చంద్రశేఖర్ తెలిపారు.ఇటీవల కాలంలో ప్రభుత్వం నియమించిన పథకాల పట్ల సర్పంచ్ పలు విధాల ఏర్పాట్లు చేసే ప్రయత్నంలో ఉండంగా ఎట్టకేలకు ,రైల్వే కోడూరు నియోజకవర్గంలోని కె రాకేష్ అనే వ్యక్తి ద్వారా ఈ మార్గాన్ని సుఖమం చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసినట్లు ఎంపీ మిథున్ రెడ్డి ద్వారా తెలిసింది. ఏది ఏమైనప్పటికీ రైల్వేకోడూరు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో ఉద్యాన కళాశాల సంబందించిన విద్యార్థులతో మమేకమై ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు ఏడిఎన్ఏడి, ఈ సురేష్, ఎం శ్రీని వాసులు, రామన్ రావు, రైల్వే బోర్డు మెంబర్ భరత్ రెడ్డి, బుడుగుంటపల్లి సర్పంచ్ దార్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**– అంగన్వాడీలకు అండగా ఉంటామని భరోసానిచ్చిన టిడిపి**

**వేంపల్లె మేజర్‌న్యూస్:** అంగన్వాడీలకు సంబంధించిన న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి, సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్వాడీలు చేపడుతున్న సమ్మెకు టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికల ముందు అంగన్వాడీలకు కనీస వేతనంకిందరూ.26వేలుపెంచడం జరుగుతుందన్నారు. అయితే ఇంతవరకు కనీసం వేతనం పెంచకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుతం పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు, పెంచిన విద్యుత్ చార్జీలు, అలాగే గ్యాస్ ధరల నైపధ్యంలోఅంగన్వాడీలడిమాండ్లుసహేతుకమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి,అంగన్వాడీలడిమాండ్లుపరిష్కరించకపోతే,వారిడిమాండ్లు నేరవేరంత వరకుటిడిపిమద్దతుగానిలుస్తోందన్నారు.కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షుడు ఆర్విరమేష్,నాగభూషణం, అల్లాబకష్, తిప్పారెడ్డి, షరీఫ్, ఇలియాస్, రమణ, సుబ్బరాయుడు, లాడెన్, శివయ్య తదితర టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.



# 56 బీసీ కార్పొరేషన్లకు నిధులు,విధులు వెంటనే కేటాయించాలని కలెక్టర్‌కి వినతి



కలెక్టర్‌కి వినతి పత్రం ఇస్తున్న బిజెపి నాయకులు

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాయచోటిలోని కలెక్టర్ కార్యాలయం నందు బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని కలెక్టర్ కార్యాలయాల దగ్గర ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్‌కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్ర మం బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రేపన శివప్రసాద్ ఆధ్వర్యంలో వారి అధ్యక్షతన నిర్వహి ంచడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ బీసీలకు కల్లబొల్లి మాటల చెప్పి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు ఎలాంటి న్యాయం చేయకపోగా 56 కార్పొరేషన్ల పేరుతో వారికి పదవులు ఇచ్చి కనీసం కూర్చోవడానికి వల్లలు కూడా ఏర్పాటు చేయకుండా ఎలాంటి నిధులు విధులు లేకుండా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ కమిషన్కు రాజ్యాంగబద్ధ చట్టబద్ధత కల్పించడం జరిగిందని రాష్ట్రంలో మాత్రం జగన్మోహన్ రెడ్డి ఎలాంటి రాజ్యాంగబద్ధం లేకుండా ఊరికే ఉత్తుత్తి బీసీ కమిషన్ ఏర్పాటు చేసి బీసీ సమాజాన్ని మొత్తం మోసం చేయడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి డిమాండ్ చేయడం ఏమనగా 56 కార్పొరేషన్ లకు వెంటనే నిధులు విధులు కేటాయించాలని అలాగే బీసీ కమిషన్కు రాష్ట్రస్థాయిలో చట్టబద్ధత కల్పించాలని మొత్తం బీసీ సమాజానికి జగన్మోహన్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గజపతిరాజు , మదనపల్లి పట్టణ అధ్యక్షుడు జన్మన్ రాజు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసరాజు బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ నిర్మల్ కుమార్ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనం బాలాజీ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొక్కినేని వేణుగోపాల్ బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ రాజా, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఆర్టిఐ సెల్ కన్వీనర్ పి మహేష్ బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు రెడ్డి ప్రసాద్ బత్తల హరిబాబు, చిన్నప్ప నాయుడు, తదితరులు పాల్గొన్నారు

# 12వ రోజు పల్లె పల్లె రితీష్ పాదయాత్రలో ప్రజలు భారీగా వచ్చి ఘాన స్వాగతం పలికారు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** బి కోడూరు మండలం లోని బద్వేల్ టిడిపి యువ నాయకులు రితీష్ కుమార్ రెడ్డి పాదయాత్ర సోమవారానికి 12 రోజుల కుచేరిది.కడప జిల్లా బద్వేలు నియోజక వర్గంలో బద్వేలు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రితీష్ కుమార్ రెడ్డి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు తలపెట్టిన పల్లె పల్లెకు పాదయాత్ర 12వ రోజుకు చేరింది. బి కోడూరు మండలం లోని పాయలకుంట్ల క్యాంపు నుండి రామచంద్రపురం, ఆనం వారిపల్లె, అక్కుపాలెం ,రామ సముద్రం, మరాటిపల్లి, అంకన్న గొడుగు నూరు క్యాంపు వరకు కొనసాగింది. బి కోడూరు మండలం టిడిపి మండల అధ్యక్షుడు ఓ.రామ చంద్ర రెడ్డి.,రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఓ రమణారెడ్డి,టిడిపి సీని యర్ నాయకులు గోడి రమణారెడ్డి ఆధ్వర్యంలో భారీగా ప్రజలు తరలివ చ్చారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, అభ్యర్థి బొజ్జరోశన్న, టీడీపీ రాష్ట్రవాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి యనమల సుధాకర్ ,మాజీశ్రీశైలం బోర్డ్ మెంబెర్ సీత వెంకటసుబయ్య, పోరు మామిళ్ల మాజీ ఎంపీటీసీ హిమముహుసేన్, టీడీపీ మైనార్టీ సెల్ ఇమామ్ ముసిబా,టిడిపి నాయకులు రామ సుబ్బారెడ్డి,రామమోహన్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, సీత బాలాజీ, టిడిపి కార్యకర్తలు. యువకులు అభిమానులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

**– ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి రమణారెడ్డి**



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని ఎగురామపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు విద్యా, ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్టియు జిల్లా అధ్యక్షుడు పి రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ప్రణాళిక బద్ధంగా చదివి గలిగితే విజయం తప్పకుండా వరిస్తుందన్నారు. ఉన్నత చదువు లకు 10వ తరగతి కీలక మెట్టు అన్నారు. తాము చదువుతున్న రోజుల్లో సరైన అవగాహన లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్ళమని, నేడు అలాంటి పరిస్థితులు ఏమీలేవనిపేర్కొన్నారు. సమాజసేవలో ముందుండే వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి విద్యార్థుల భవిష్యత్తుకోసం స్వయంగా కెరీర్ గైడెన్స్ పుస్తకాన్ని రూపొందించి,జిల్లాఅంతటా ప్రభుత్వ పాఠశాల లోని 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు.ఆసంస్థలోతాను ఒక గౌరవ సలహాదారు లుగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం తనఅదృష్టం అన్నారు.సంస్థ వ్యవస్థాపకులు రామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాబి, వృద్ధికి మా సంస్థ ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలియ జేశారు.లక్ష్యంలేనిజీవితం తెగిపోయిన గాలిపటం వంటిదని,తమలక్ష్యసాధన కోసం నిరం తరం కృషి చేయాలని విద్యార్థులకు సూచి ంచారు. అనంతరం పదోతరగతి చదువుతున్న 66 మంది విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్ర మంలోఇంచార్జిప్రధా నోపాధ్యా యులు ఎస్. కమాల్, ఉపాధ్యాయులు సత్యం, శ్రీనివాసులు, బ్రహ్మారెడ్డి, గురయ్య, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధి ప్రణాళికా పనులు గుర్తింపు పథకం కింద ఇటుకలపాడులోని గ్రామసభ విజయవంతం

**కాశినాయన మేజర్ న్యూస్ :** కాశినయన మండలం ఇటికలపాడు గ్రామంలో ఉపాధి ప్రాణాలిక పనులు గుర్తింపు పథకం కింద 2024 2025 ఆర్థిక సంవత్సరం ఆధారంగా తీసుకొని గ్రామ సభను ఏర్పాటు చేయడం జరిగింది ఈ గ్రామ సభ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా ఆ గ్రామంలో పరిసర ప్రాంతాల్లో నివసి స్తున్నటువంటి ప్రజలు తమ వ్యవసాయదారులు తగినటువంటి పనులు లేక ప్రాంతాలకు వలసలు వెళ్ళడం జరుగుతుంది. కాబట్టి అలా కాకుండా ఆ గ్రామంలో చుట్టుపక్కల అంటుకున్న పరిసర ప్రాంతాలలోనే ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులు కల్పించాలి అనేటువంటి ఉద్దేశంతోనే ప్రభుత్వమే ప్రతి ఆర్థిక సంవత్సరం ఉన్నటువంటి పనులను గుర్తించి ఆ యొక్క పనులు అనేటువంటి ఉద్దేశం తో ఈ పథకాలను ఏర్పాటు చేయడం జరిగింది కాశీనాయన మండలం ఏపీవోగా పనిచేసినటు వంటి రాజమౌళి గ్రామ ంలోఉన్నటువంటివ్యవసాయ దారు లకు ఆ గ్రామ ప్రజలకు అందరికీ కూడా సమగ్ర పూర్తి సమాచారం అందించి గ్రామీణ స్థాయిలో ప్రస్తు తము ఉపాధి హామీ పనులు వాటి పథకాలు వాటి విధానాలను గురించి పూర్తిగా సమగ్ర సమాచారాన్ని ఆ గ్రామ ప్రజలందరికీ కూడా వాటికి సంబంధించి నటువంటి విషయాలను తెలియజేశారు అడిగి తెలుసుకుని గ్రామాన్ని ఎలా అభివృద్ధి పరచు కోవాలి ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు వస్తు న్నాయి విషయా లను పూర్తిస్థాయిలో చర్చించి తెలుసుకున్నారు ఈ గ్రామ సభలో పాల్గొన్న టువంటి ప్రజలు గ్రామ పెద్దలు అందరూ కూడా ఏపీఓ రాజమౌళి సమావేశాన్నిఇంతటితోముగించి ఇంతటి విష యాన్నీ తెలియజేసి నటువంటి ఏపీఓ రాజమౌళి కి శుభాశీస్సులు తెలియజేస్తూ ఇలాంటి మరెన్నో మంచి మంచి ప్రభుత్వ పథకాలను తెలియజేసి గ్రామప్రజలఅభివృద్ధిచేయవలసిందిగా హృదయ పూర్వకంగాకోరుకున్నారుఇటుకులపాడు గ్రామా నికి చెందిన టెక్నికల్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఈ ఇరుకులపాడు గ్రామ ప్రజలు అందరూ కూడా ఈ కార్యక్రమానికి విచ్చేశారు.



# తంబళ్లపల్లెలో మళ్ళీ వైసిపి జండా ఎగరవేస్తాం...



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే..

**పెద్దతిప్ప సముద్రం,మేజర్‌న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండలంలోని బూచుపల్లి గ్రామంలో తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సోమవారం చెన్నకేశవ స్వామి ఆలయంలో రాబోయే 2024 ఎన్నికలలో మళ్ళీ వైసీపీ విజయ శంఖారావం మోగిస్తుందని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి సీఎం జగన్ మోహన్ రెడ్డి అవసరం ప్రతి కార్యకర్త, నాయకులకు ఉందని మళ్లీ జగన్ రావాలి కార్యక్రమంతో ప్రజలలో విస్తృతంగా తీసుకెళ్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసీపీనాయకులు ,కార్యకర్తలు పార్టీనయకులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోని ఇంటింటికి చేరేలా చేయండి

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టినప్రవేశపెట్టిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, మినీ మేనిఫెస్టోను ప్రతి ఇంటింటికి చేరేవే చాలా ప్రతి ఒక్క క్లస్టర్లు యూనిట్ బూత్ ఇన్చార్జిలు ఇంటి దగ్గరికి వెళ్లి త్వరగా పూర్తి చేయాలని సోమవారం జమలో టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి ఆదేశించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేపట్టాలన్నారు రాబోవు సార్వత్రిక ఎన్నికలలో సిద్ధంగా ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగుంట్ల మున్సిపాలిటీ మండల కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డును ప్రారంభించిన టిడిపి మండల అధ్యక్షుడు భైరవ ప్రసాద్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని దమ్మనపల్లె గ్రామపంచాయతీ సుంకేసుల పల్లె గ్రామానికి సిసి రోడ్లు లేక వర్షాలు పడితే అధ్వానమైన స్థితిలో ఉన్న పరిస్థితిని గమనించిన పోరుమామిళ్ల టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్ రాజ్యసభ సభ్యుడైన సీఎం రమేష్ ను రోడ్డు కొరకు తన గ్రాంట్ లో పది లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరగా ఆయన వెంటనే స్పందించి మంజూరు చేయడం జరిగింది. సోమవారం నూతనంగా రోడ్డు వేయుటకు భైరవ ప్రసాద్ భూమి పూజ చేసి రోడ్డు పనులను ప్రారంభించారు. రోడ్డు నిర్మాణం కొరకు సహకరించిన ఎంపి సీఎం రమేష్ కు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం బోర్డు మెంబర్ సీత వెంకటసుబ్బయ్య, మండల తెలుగుయువత అధ్యక్షుడు సీత బాలాజీ, టిడిపి నాయకులు బ్రహ్మయ్య, జనార్ధన్, కరీముల్లా, శ్రీనివాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మస్జీద్,దర్గాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

– అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లినియోజకవర్గం,బి.కొత్తకోట మండలంలో ఐదు మస్జీదులి రెండు దర్గాలను క్షేత్రస్థాయిలో అన్న మయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ. కరీముల్లా సోమవారం పర్యటించి పరిశీలించారు. ముఖ్యంగా బి.కొత్తకోట మండల కేంద్రం బిసి కాలనీలో గల మస్జీద్ జమ్మలమ్మ దర్గాతోపాటు శంకరాపురం బడికాయలపల్లిలో మాదీనా మస్జీద్ హాజ్రత్ రహీంషా వల్లి దర్గాను సందర్శించారు. మండల పర్యటనలో భాగంగా విస్తృతంగా మస్జీదులు దర్గాను క్షేత్రస్థాయిలో పర్యటించి అన్ని అంశాలను పరిశీలించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలు అవసరాలను అడిగి తెలుసుకొన్నారు. అదేవిధంగా స్థానిక కమిటీ సభ్యులతో కలసి సమా వేశమై పలు అంశాలపై చర్చించడం జరిగింద న్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమం ,అభివృద్ధికి అందిస్తున్న సహాయ సహకారాలను వారికి వివరించారు. మస్జీద్ దర్గాల పరి రక్షణలో భాగంగా వక్ఫ్ బోర్డు నందు వాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. నియోజక వర్గం శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారక నాథ్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిల సహకారంతో సమస్యలను పరిష్క రించి వాటి అభివృద్ధి చేస్తామన్నారు. స్థానికంగా గుర్తించిన సమస్యలను ఎంపీ, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకు వెళ్లి వారి సహకారాన్ని తీసుకొని వాటిని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ పర్యటనలో అన్నమయ్యజిల్లావక్ఫ్‌బోర్డు చైర్మన్ ఎస్.ఏ. కరీముల్లాను ఆయామస్జీద్‌దర్గాకమిటీ ప్రతినిధులు అభినందిస్తూ సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిపిలక్ష్మినరసమ్మ,మత పెద్దలు సలీమ్, రఫీ, చాంద్ బాషా, స్థానిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అల్లా దయతో మక్కా యాత్ర శుభమయం

వైయస్సార్సీపి ముస్లిం మైనారిటీ నాయకులు నూరుల్లాహ్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల స్థానిక వైఎస్సార్ ముస్లిం నాయకులు ముహమ్మద్ నూరుల్లాహ్ నవంబర్ నెల 16వ తేదీ కుటుంబ సభ్యులతో సుమారు 15మందితో కలిసి ఉమ్రాహ్ ఉద్దేశంతో బయలుదేరి ముస్లింలకు పవిత్రమైన పుణ్యక్షేత్రం సౌదీ అరేబియాలోని మక్కాను దర్శించుకుని అల్లా దీవెనలు పొంది ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్షేమంగా ఇంటికి చేరుకున్న బృందానికి రాష్ట్ర ముస్లిం స్వర్ణకార కార్యదర్శి సర్దార్ ప్రొద్దుటూరు స్వర్ణకారులు నూరుద్దీన్ ,అఫ్జల్, రఫీ, అలి తదితరులు నూరుల్లాహ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారులు తోటి మిత్రులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# మైదుకూరు డివిజన్‌లో 20 తేదీన విద్యుత్ లోక్ అదాలత్



**అట్లూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు డివిజన్ నందు ప్రత్యేక విద్యుత్ అదాలత్ ఈనెల 20 వతేదీన బుధవారము ఉదయం 11:30 నుండి మధ్యాహ్నము 1:30 వరకు మైదుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో నిర్వహించబడుతుందని మైదుకూరు ఏపి ఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి వెంకట్రామిరెడ్డి అట్లూరు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అధికారి విజయ్ కుమార్ తెలిపారు ఈప్రత్యేక విద్యుత్ అదాలత్ ను చైర్ పర్సన్ వి శ్రీనివాస ఆంజనేయ మూర్తి ఆర్థిక సభ్యులు: కె రామ మోహన్ రావు సాంకే తిక సభ్యులు ఎస్ ఎల్ అంజనీ కుమార్ స్వతంత్ర సభ్యులు జి. ఈశ్వరమ్మ నిర్వహిస్తారు.ఈ అదాలత్ లో మైదుకూరు డివిజన్ పరిధిలో ఉన్న మైదుకూరు, దువ్వూరు, వనిపెంట, చాపాడు, కాజీపేట, బద్వేల్, గోపవరం,అట్లూరు, బ్రహ్మంగారి మఠం,పోరుమామిళ్ల,కలసపాడు, బి కోడూరు, కాశి నాయన కు సంబంధించిన విద్యుత్ వినియో గదారులు పాల్గొనవచ్చు. ఈ కార్యక్ర మంలో విద్యుత్ వినియోగదారులు పరిష్కారం కాని సమస్యలు రాత పూర్వక ఫిర్యాదు ద్వారా తెలియ పరచివారి సమస్యలను పరిష్కరిం చేసుకోవాలని కోరారు

# ఎస్ఆర్ఐటికి ద అకడమిక్ ఇన్సైట్స్ అవార్డ్



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** స్థానిక రూరల్ పరిధిలో ఉన్న సాయి రాజేశ్వరి ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఇంజనీరింగ్ కళాశాలకు ద అకడమిక్ ఇన్ సైట్స్ నుండి 2023 సంవత్సరానికి గాను, అకడమిక్ విజన్ ఎడ్యుకేషన్ ఎక్సలెంట్ ఎక్సెంట్ అవార్డు లభించిందని ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి,కరస్పాండెంట్‌వీరకళ్యాణ్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలకు అకడమిక్ ఇన్ సైట్స్ అవార్డు రావడం గర్వంగా వుందన్నారు. కళాశాలలో విలువలతో కూడిన విద్యనందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కళాశాల అధ్యాపకులు ముఖ్యంగా ప్రిన్సిపాల్ కృషి వల్ల ఇది సాధించామని తెలిపారు.

# కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏఆర్ సురేష్ సేవలు స్ఫూర్తిదాయకం

విజయభారతి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు కితాబు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా అవార్డుఅందుకున్నకరాటేగ్రాండ్‌మాస్టర్‌డాక్టర్ ఏఆర్ సురేష్ ను విజయభారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి ఘనంగా సన్మానించారు.సోమవారం విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు జరిగిన కార్యక్రమంలో డాక్టర్ ఎన్.సేతు ఆయనకు పుష్ప గుచ్ఛం అందించి,గజమాలతోపాటు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.అలాగే అవార్డును జ్ఞాపికను అందించి కరాటే విభాగంలో సురేష్ అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ మరింత మందికి ఆదర్శంగా నిలిచి కరాటేకు వన్నె తీసుకురావాలని సేతు ఆకాంక్షించారు. ఆనంతరం కరాటే మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఆదరిస్తూ అభిమానిస్తున్న డాక్టర్ సేతుకు,హైస్కూల్ ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



# అక్రమ ఇసుక దందాను అరికట్టాలి

– బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు



ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న మేకల ఆంజనేయులు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు మండలంలోని అంబవరం, గూడెంచెరువు, దానవులపాడు, గొరిగేనూరు గూడూమాస్తాన్ దర్గా ప్రాంతాల నుండి అధికార పార్టీ నాయకులు యదేచ్చగా ఇసుకను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారని తక్షణమే అక్రమ ఇసుక దందాను అరికట్టాలని జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ అధికారి జి. శ్రీనివాసులు గారికి బిజెపి యస్సి మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా మేకల ఆంజనేయులు మాట్లాడుతూ పెన్నానది పరివాహక గ్రామాల పరిధిలోని గ్రామాల పెన్నానదిలో బోర్లు వేసి త్రాగునీరు, సాగునీరు ద్వారా జీవనోపాధి పొందుతున్నారని ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల ద్వారా భూగర్భ జలాలుఇంకిపోయిమానవాళి మనుగడ ప్రమాదంలో పడే అవకాశం ఉందని గ్రీన్ ట్రైబ్యునల్ ఇసుక తవ్వకాలు ఆపేయాలని ఆదేశించిన అవేమి పట్టించుకోకుండా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని తక్షణమే ఇసుకాసూరులపై చర్యలు తీసుకొని ప్రకృతి వనరులు కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓరుగంటి పెద్దులయ్య, చెవిటీ బాలస్వామీ, సుబ్బగాళ్ళ నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# భవిష్యత్తు గ్యారెంటీ క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను రూపొందించిన రెడ్డి కరీం - టిడిపి పుత్తా యువ నాయకులు



**కమలాపురం మేజర్‌న్యూస్ :** చంద్రబాబు ప్రకటించినభవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా ఆరు పథకాలకు సంబంధించిన క్యాలెండర్ కమలాపురంలో సోమవారం ఆవిష్కరించారు. కడప జిల్లా టిడిపి మైనార్టీ నాయకులు రెడ్డి కరీం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజక వర్గంఇంచార్జ్ పుత్తా నరసింహారెడ్డి తనయులు కమలాపురం యువ నాయకులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, పుత్తా లక్ష్మిరెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా టిడిపి పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలకు సంబంధించిన క్యాలెండర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని రెడ్డి కరీంను అభినందించారు, ఈ క్యాలెండర్ లో పార్టీ తెలిపినఆరు పథకాలు మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికి నీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ తో పథకాలతో ఏర్పాటు చేయడంబావుందనితెలిపారు, ఈ కార్యక్రమం లో కడప పార్లమెంట్ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా, టిడిపి నాయకులు దివాకర్ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, ప్రసాద్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, సుబ్బారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అన్వర్, రామయ్య, మెరిన్ ప్రసాద్, అరపరెడ్డి సుబ్బారెడ్డి, శంకర్ యాదవ్, ఐటీడీపి అబ్దుల్ నబి టిడిపి నాయకులు పాల్గొన్నారు..


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బి మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వీర సుదర్శన్ రెడ్డి..

**కడప మేజర్ న్యూస్ :** కడప నగరం వేదిక జరిగే రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్(ఆర్ ఎస్ యు) 9వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని సోమవారం నాడు కడప నగరంలో శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ వీర సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా కరపత్రం ఆవిష్కరించడం జరిగింది, అనంతరం జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రం విడగొట్టి పది సంవత్సరాల అవుతున్న. ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, కడప ఉక్కు పరిశ్రమ అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీ, బెల్, నాసిన్ పరిశ్రమ, కర్నూల్ లో 400 కోట్లతో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రైల్వే కోచ్ నిర్మాణ పరిశ్రమ, తిరుపతిలో కండలేరు ప్రాజెక్టు, చిత్తూరులో చెన్నై విశాఖ పారిశ్రామిక కారిడార్ నిర్మాణం లాంటి విభజన హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయకుండా రాష్ట్ర ప్రజల్ని నిలువునా మోసం చేసిన బిజెపి అన్నారు, అంతటితో ఆగకుండా రాష్ట్ర స్థానిక అభివృద్ధికి గుండెకాయ లాంటి విశాఖఉక్కు ను ప్రైవేటు కరణ చేసి ఆంధ్రప్రదేశ్ కు తీరని ద్రోహం చేసిన ఘనత బిజెపి దే అని అన్నారు, రాష్ట్రంలోని పార్లమెంటు సభ్యులు రాజ్యసభ సభ్యులు ఎవరు కూడా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించకపోవడం దుర్మార్గమన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడానికి ఇక్కడి భూగర్భంలో 64 రకాల ఖనిజ నిక్షేపాలు ఉన్నాయి, సున్నపురాయి మొదలు విలువైన ఇనుము అత్యంత విలువైన డోలమైట్, బంగారము, వజ్రాలు ఈ నెలలో ఉన్నాయి అన్నారు, వీటి ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే యువతకు ఉపాధి కలిగి నిరుద్యోగ సమస్య లేకుండా పోతుంది అన్నారు, ఉపాధి లేక ఇక్కడ చదువుతున్న యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు వలస బాటపడుతున్నారు, కొందరు యువకులు ఉద్యోగ అవకాశాలు లేక పోవడంతో తల్లిదండ్రులకు భారం కాలేక బల మరణాలు పాల్పడుతున్నారు అన్నారు, మరికొందరు గల్ఫ్ దేశాలకు వలస పోతున్నారు, ఇప్పటికైనా పార్టీలకతీతంగా అన్ని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం చట్టంలో ఉన్న హామీలు కోసము కలిసి పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. విద్యా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులు నిత్యం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. హాస్టల్లో రెగ్యులర్ వార్డెన్ లేకపోవడం విద్యార్థులతో రాష్ట్ర ప్రభుత్వం నెట్టుకు వస్తా ఉంది అన్నారు, దీంతో విద్యార్థులపై పర్యవేక్షణ కరువై నిత్యం విద్యార్థులు ప్రమాదన బారిన పడతా ఉన్నారు అన్నారు, హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మెస్, కాస్మోటిక్,చార్జీలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కస్తూర్బా పాఠశాలలో ప్రారంభించిన ఇంటర్ కోర్సులు కు అధ్యాపకులు నియమించకుండా కాంట్రాక్టు గెస్ట్ ఆద్యాపకులతో ప్రభుత్వం కాలక్షేపం చేయడం అలాగే గురుకుల పాఠశాలలో పూర్తిస్థాయి అధ్యాపకులు నియమించుకో వడం ఇవన్నీ కూడా ప్రభుత్వ విద్యా రంగం రోజురోజుకు ప్రాధాన్యత తగ్గేలాగా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి. నగర అధ్యక్షుడు హరి. కళ్యాణ్. సుమంత్. కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

# పరిపాలన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లా గ్రామవార్డు సచివాలయ అధికారి వెంకటసుబ్బయ్య..



**కడప మేజర్‌న్యూస్:** సచివాలయం సిబ్బందికి సమర్థవంతమైన పరిపాలన బాధ్యతలను నిర్వహించేందుకు నైపుణ్యంతో కూడిన శిక్షణ అవసరమని జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి వెంకటసుబ్బయ్య అన్నారు. సోమవారం కడప నగరంలోని స్మిత్ రోడ్డులో ఉన్న నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ వార్డు సచివాలయం సిబ్బందికి నాలుగు రోజులు పాటు డిజిటల్ అడ్ సోషల్ మీడియా అవేర్నెస్ కార్యక్రమం జిల్లాస్థాయి శిక్షణా తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగికి ఏడాది లేదా ఆరు మాసాలకు ఒకసారిపునఃశ్చరణశిక్షణఅనేది అవసరం అవుతుందన్నారు, తాము చేసే ప్రతి పని నైపుణ్యంతో వేగవంతంగా చేయుటకు అవకాశం ఉంటుందన్నారు, ప్రతి ఉద్యోగి తన నైపుణ్యాన్ని పెంచుకోవడానికి జాబ్ చాట్ సోషల్ మీడియా సర్వీస్ మేటర్ సర్వీస్ రూల్స్ కాంటాక్ట్ రూల్స్ రికార్డుల నిర్వహణ లీగల్ మ్యాటర్స్ కార్యాలయ మొదలగు విషయాలు క్షుణ్ణంగా తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు, ప్రభుత్వ ద్వారా చేపట్టే సంక్షేమ పథకాలు అన్నిటిని ప్రజలకు వేగవంతంగా చేరవేయాలని తెలిపారు, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారి సి రామకృష్ణయ్య మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా అన్ని రకాల విషయాలను తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడిందన్నారు, ఆయన గ్రామ వార్డు సచివాల సిబ్బందికి పలు సూచనలు అందించారు, ఈ కార్యక్రమంలో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, రీజినల్ కోఆర్డినేటర్ ఎన్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు..



# ఉచిత కంటి పరీక్షలు

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పరిధిలో ముక్కావారిపల్లి తిరుపతి తిరుమల దేవస్థానం కళ్యాణమండపం నందు మల్లు వెంకటసుబ్బారెడ్డి జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు ప్రముఖ ప్రీమియం హొండా మేనేజింగ్ డైరెక్టర్ మల్లు ప్రసాద్ రెడ్డి అధ్యరంలో చెన్నై శంకర్ నేత్రాలయం వారి సహకారంతో గత పది రోజులుగా నిర్వహిస్తున్నటువంటి ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు సోమవారం ఆఖరి అయినందున చికిత్స శిబిరానికి ముఖ్య అతిధిగా వెళ్లి వైద్య సిబ్బందికి ప్రభుత్వ విప్ ,శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి,సీనియర్ నాయకులు ముక్కా మధుసూదన్ రెడ్డి, ఓజి శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ మల్లికార్జున, ఎక్స్ సర్పంచ్ శ్రీధర్, రామ సుబ్బారెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం
19 డిసెంబర్ 2023
సూర్య

## సమ్మె మరింత ఉధృతం చేస్తాం....
## ప్రభుత్వానికి అంగన్వాడీల హెచ్చరిక



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయకుంటే సమ్మె మరింత ఉధృతం చేస్తామని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి పేర్కొన్నారు. అంగన్వాడీలు నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం ఏడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మండల క్లస్టర్ అంగన్వాడీలు అన్నమయ్య జిల్లా రాయచోటి ఆర్డీవో కార్యాలయం ముందర బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో అంగన్వాడి వర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. కనీస వేతనం 20 వేల రూపాయలు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్ని పనులు చేస్తున్నామని అయినా చాలీచాలని జీతాలతో జీవనం ఎలా సాగించాలని కనీస వేతనం ఇచ్చి ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంగన్వాడీలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం





**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని మురారి చింతల మాజీ సర్పంచ్ పకీరప్ప నాలుగో వర్ధంతి సందర్భంగా లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపాన లీలావతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మురారి చింతల మాజీ సర్పంచ్ పకీరప్ప కుమారుడు మాట్లాడుతూ ప్రతి వర్ధంతికి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన అన్నారు ప్రతి వర్ధంతికి ఇలాంటి కార్యక్రమాలు పేదవారికి చేయాలని మనస్ఫూర్తిగా భావిస్తున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో పకీరప్ప భార్య దస్తగీర్ అమ్మ, వారి కుమారుడు బాబా హుస్సేన్ వారి కోడలు సాహిర, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బస్సులోంచి దిగుతూ కింద పడి మహిళకు గాయాలు

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండలకేంద్రమైన సిద్దవటం పోలీస్ స్టేషన్ క్రాస్‌రోడ్డువద్దకడపనుంచిబద్వేలువైపువెళుతున్న ఆర్టీసీ బస్సు నుంచిదిగుతూకిందపడిమహిళకుగాయాలయ్యాయి. విషయంతెలుసు కున్నస్థానిక పోలీసులు వెంటనే అందుబాటులో ఉన్న ప్రైవేటు వైద్యశాలలో చికిత్సను అందించారు. ప్రయాణికులు స్టేజి వద్ద దిగేటప్పుడు బస్సు డ్రైవరు ప్రయాణీకులుదిగారోలేదోచూసుకునినెమ్మదిగా వెళ్లాలని ప్రయాణీకులు కోరారు

## నేడు మండల స్థాయి సైన్స్ ఫెయిర్

**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి ఏపీ మోడల్ స్కూల్ లో నేడు మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి తెలిపారు. ఈ సైన్స్ ఫెయిర్ లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు వారి పాఠశాలలో ప్రథమంగానిలిచినఎగ్జిబిట్స్‌తోపాల్గొనాలన్నారు. మండల స్థాయికి ఎంపికైన ఎగ్జిబిట్స్ ను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కు మండలంలోని అన్ని జడ్పీ ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు విద్యార్థులతో హాజరుకావాలని ఆయన తెలిపారు.

# అంగన్వాడీల ఆధ్వర్యంలో మానవహారం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ లను అమలు జరపాలని రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి సంఘాలు సమ్మెను తలపెట్టాయి అందులో భాగంగా మైదుకూరు పట్టణంలో ఏడవ రోజు అంగన్వాడీల ఆధ్వర్యంలో స్థానిక ఎం పీడీవో కార్యాలయం నుండి రాయల్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ధనలక్ష్మి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి మల్లన్న ఏరు దాటిన తర్వాత ఓడ మల్లన్న చందంగా వ్యవహ రిస్తున్నాడని తెలంగాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు ఎక్కువగా ఆంధ్రాలో అంగన్వాడీల వేతనాలు పెంచుతామని ఇచ్చిన వాగ్దానాన్ని అమలు జరపకపోగా అంగ న్వాడీల పట్ల ఎమ్మెల్యేలు మం త్రులు దుర్మార్గంగా మాట్లాడుతూ ఉంటే ముఖ్య మంత్రి నిమ్మకు నిరీక్షణ వివరించడం అన్యాయ మని వారు ఆపోయారు అంగన్వాడీల ఇచ్చిన వాగ్దానాలు అమలు జరపని చంద్రబాబు ప్రభుత్వం ఏమైందో ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలని సమ్మెను విచ్చినం చేసేటువంటి ప్రయత్నాలు ఆపి అంగ న్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిం చాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో రాబోవు రోజుల్లో సమ్మెను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు, ఈరోజు కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు జి,శివకుమార్ మానవ హారం లో పాల్గొని మద్దతు ప్రకటిం చారు. ఈ అంగ న్వాడి యూనియన్ రాష్ట్ర నాయ కురాలు, మంజుల, గంగాభవాని,మండల నాయకు రాల్లు భారతి, చెన్నమ్మ, లక్ష్మి, రామ తులసి, ఏఐటి యుసి జిల్లా నాయకులుశ్రీరాములు సిఐటియు నాయకులు,. గురయ్యా, సుధాకర్, బాలరాజు, జహంగీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# పుల్లూరు చిన్నా మృతికి రెడ్యం సంతాపం

### చిన్నా చిన్న వయస్సు లోనే మరణించడం బాధాకరం – కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన రెడ్యం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** ఐదుకు నియోజకవర్గంలోని ఖాజీపేట మండలం, నాగసానిపల్లె దళితవాడకు చెందిన పుల్లూరు చిన్నా (33) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. తెదేపా రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి, ఏపీఎస్‌ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి సోమవారం నాగసాని పల్లెలోని వారి స్వగృహంలో చిన్నా మృతదేహం పై పుష్ప గుచ్ఛం ఉంచి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరిచారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులు రెడ్యంను చూడగానే కన్నీరు మున్నీరు గా విలపించారు. చిన్న వయసులోనే చిన్నా మరణించడం అత్యంత బాధాకరం, దురదృష్టకరమని రెడ్యం ఆవేదన వ్యక్తపరిచారు. చిన్నాకు ముగ్గురు పిల్లలు, భార్య కుటుంబ యజమాని మృతితో దిక్కులేని వారయ్యారని, అన్ని విధాల వారిని ఆదుకుంటామని రెడ్యంభరోసాకల్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు భూమాయపల్లె మాజీ సర్పంచ్ కొంగాని రామాంజనేయులు యాదవ్, దాది బోయిన గురు ప్రసాద్ యాదవ్,దాది బోయిన సూర్యనారాయణ యాదవ్,గంగల వెంకట్రామయ్య, తిప్పిరెడ్డి పల్లె రామయ్య, దుంపలగట్టు నారాయణ, అప్పనపల్లి జయరాజ్ పెద్ద ఎత్తున ప్రజానీకం పాల్గొన్నారు.



# చైతన్య సర్వీసెస్ సొసైటీకి ఆర్‌ఓ నీటిశుద్ధి యంత్రం వితరణ

### – కనకదాస చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరాంధమ గౌడ్ వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తన భార్య ఎన్.జే.లక్ష్మి పరందామ గౌడ్ జ్ఞాపకార్థం సోమవారం మదనపల్లె పట్టణంలో చైతన్య సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న పాఠశాలకు రూ. 25 వేలు విలువ చేసే ఆర్‌ఓ నీటి శుద్ధియంత్రం,వాటర్ డ్రమ్ ను కనకదాస చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరాంధమగౌడ్‌వితరణచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. పాఠశాల పిల్లలకు మినరల్ వాటర్ మిషన్ కావాలని చైతన్య పాఠశాల యాజమాన్యంతన దృష్టికి తీసు కురావడం తోకనకదాసచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నా సతీమణి జ్ఞాపకార్థం అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో చిన్నపిల్లలు ఎదుగు దలకు స్వచ్ఛమైన త్రాగునీరు చాలా అవసరమన్నారు. ప్రస్తుతం సమాజంలో అన్ని కలుషితమైపోయాయని,చివరికి గాలి,నీరు కలుషితం కావడం మానవాళి మనుగడకు విఘాతంగా మారిందన్నారు. గాలి, నీరు కలుషితం కాకుండా పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. అదేవిధంగా చైతన్య సర్వీస్ సొసైటీ నిర్వా హకులు అందిస్తున్న సేవలు అమోఘమని కితాబునిచ్చారు. భవిష్యత్తులోనూ ఈ సంస్థకుసహాయ,సహకారాలుఅందిస్తామని ఆయన స్పష్టంచేశారు. పిల్లలఆరో గ్యాన్నిదృష్టిలో ఉంచుకొని ఆర్‌ఓ నీటి శుద్ధి యంత్రాన్ని అందించిన పరంధామ గౌడకు చైతన్య సర్వీస్ సొసైటీ ప్రిన్సిపాల్ కవిత రాణి,డైరెక్టర్‌జీవీఎస్ బాబులు కృతజ్ఞతలు తెలిపారు.

# బంజరు భూములు వివరాలు ఇవ్వాలి

### ఏపి దళిత వేదిక సిద్ధవటం మండల అధ్యక్షులు బత్తల శివకుమార్



**సిద్దవటం మేజర్ న్యూస్ :** సిద్దవటం మండలంలోని బంజరు భూములు వివరాలు ఇవ్వాలని ఏపిదళిత వేదిక సిద్ధవటం మండల అధ్యక్షులు బత్తల శివకుమార్ తహసీల్దార్ లక్ష్మీదేవిని సమాచార హక్కు చట్టం ద్వారా కోరారు. మండలకేంద్రమైన సిద్దవటంలో సోమవారం వారు మాట్లాడుతూ మండలంలోని కడపాయపల్లి హరిజనవాడ వద్ద 125 ఎకరాల డికేటి భూమి ఉండగా, ఖాజీపల్లి సర్వే నెంబర్ 440 లో దాదాపు 200 ఎకరాలు, లింగంపల్లిలో దాదాపు 65 ఎకరాల డికేటి భూమి ఉందన్నారు. సిద్దవటం మండలంలోని పెన్నానది ఒడ్డున వ్యవసాయ యోగ్యత కలిగిన పోరంబోకుభూములు భూస్వాముల అధీనంలో ఉన్నాయన్నారు. ఆయా వివరాలు సమాచార హక్కు చట్ట ప్రకారం జారీ చేయవలసినదిగా కోరామన్నారు. ఏపి దళిత వేదిక సిద్ధవటం మండల కమిటీ ఆమోదించిన తీర్మానం ప్రకారం సిద్ధవటం మండలం లో దాదాపు 20 గ్రామాలు నదీ పరివాహక ప్రాంతములో నివసించుచున్నారన్నారు. కానీ, నదీ పోరంబోకు భూములు 20 గ్రామాల్లో దళితులకు ఒక సెంటు కూడా ఆక్రమించుటకు వీలులేకుండాఅగ్రవర్ణ భూస్వాములు ఆక్రమించుకొని సాగుచేసు కొను చున్నారన్నారు. మండలంలోని బంజరు భూములు అక్రమంగా ప్రభుత్వ నిబంధనలు ఏపి అసైన్మెంట్ చట్ట ప్రకారం భూములు పంపిణీ జరగకుండా రాజకీయ పలుకబడి కలిగిన సంపన్నుల అదీనంలో పదులకొద్దీ ఎకరాలు ఉన్నాయన్నారు. కానీ అక్కడ బంజరు భూమిని పొందే అర్హత ఉన్న ఎస్సీ, ఎస్టీ వారికి భూములు, పట్టాలు ఇవ్వలేదన్నారు. మండలంలోని బంజరు భూములు వివరాలు ఇవ్వాలని తహసీల్దార్ లక్ష్మీదేవిని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి దళిత వేదిక గౌరవ అధ్యక్షులు పాలెం నారాయణ, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ కుమార్, ఉపాధ్యక్షులు లక్ష్మీ నరసింహ, మండల కన్వీనర్ చలపతి, కో – కన్వీనర్ ఈశ్వరయ్య లు పాల్గొన్నారు.

# కొంతమందికే చదువు అనే మనుధర్మ సిద్ధాంతాన్ని బిజెపి అమలు చేయడం తగదు

## విద్యార్థుల్లో నిజాయితీ, నిబద్ధత, సామర్థ్యం పెంపొందించాలి – ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి చంద్రశేఖర్



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల స్థానిక ఆర్.సి.యం స్కూల్ గ్రౌండ్లో, భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) 27వ కడప జిల్లా మహాసభలు పోరుమామిళ్లలో ఈనెల18,19, జరుగుతున్న సందర్భంగా మొదటి రోజు ప్రారంభ విద్యార్థుల బహిరంగ సభ ఎస్.ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షులు జి.సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) మాజీ జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఎస్.ఎఫ్.ఐ. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రాజేంద్ర ప్రసాద్, ఎస్.ఎఫ్.ఐ. ఉపాధ్యక్షులు రాహుల్, ఎస్.ఎఫ్.ఐ. సహాయ కార్యదర్శి వీరపోగు రవి, ఎస్.కరిష్మా, జిల్లా కమిటీ సభ్యులు వై.అజయ్ కుమార్, ఎస్.మనోజ్, ఎస్.ఎఫ్.ఐ. మాజీ పోరుమామిళ్ల మండల కార్యదర్శి ఎన్.భైరవ ప్రసాద్ తదితరులు మాట్లాడారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) జిల్లా మాజీ కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ, బిజెపి ప్రభుత్వం కొంతమందికే చదువు అనే మనుధర్మ సిద్ధాంతాన్ని బిజెపి అమలు చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల సీట్ల భర్తీలో రిజర్వేషన్లు పాటించడం లేదని ప్రశ్నించారు. విద్యా విధానం కేంద్ర రాష్ట్ర ఉమ్మడి జాబితాలో ఉన్న దానిని పూర్తిగా మోడీ తొలగించి, కేంద్ర జాబితాలోనే పెట్టుకొని అశాస్త్రీయమైన కాషాయ విద్య బీజాలు విద్యార్థుల్లోకి చొప్పిస్తున్నారని, ఇది దేశ లౌకిక వ్యవస్థకు, ఫెడరల్ వ్యవస్థకు తీవ్ర విఘాతమన్నారు. మేధావుల కేంద్రాలుగా ఉండాల్సిన విశ్వవిద్యాలయాలు, రాజకీయ కేంద్రాలుగా మార్చిన ఘనత బిజెపి ప్రభుత్వానికే దక్కిందని ఎద్దేవ చేశారు. కేరళ వామపక్ష ప్రభుత్వం నూటికి 94 శాతం అక్షరాస్యత సాధించిన రాష్ట్రంగా దేశం ముందు రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం గతంలో ఏర్పాటు చేసిన "కొఠారి కమిషన్" కేంద్ర బడ్జెట్లో 30% నిధులు విద్యారంగానికి కేటాయించాలని రికమండేషన్ చేసిందని, రిపోర్టు వచ్చి 30 సంవత్సరాలు గడుస్తున్నా 10 శాతం నిధులు కన్నా అదనంగా ఇచ్చింది లేదని, కేంద్రంలో పాలన దీర్ఘకాలం సాగించిన ప్రభుత్వాలదే ఈ నేరమన్నారు. ఏడాదికి మోడీ 2 కోట్లు ఉద్యోగాలు ఇస్తానని 2014 ఎన్నికల ముందు హామీ ఇచ్చారని, 9 సంవత్సరాలు గడిచిన ఉన్న ఉద్యోగాలు పోయాయి కానీ, ఒక్క కొత్త ఉద్యోగం రాలేదన్నారు. జగన్ 2019 ఎన్నికల ముందు రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని ఎన్నికల హామీ ఇచ్చారని మాట తప్పారన్నారు. విద్యార్థి ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతున్నారని, సైన్సు, హెల్త్ రంగాల్లో ఇస్తున్న 92 అవార్డులు రద్దు చేశారని వారు విమర్శించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 27వ జిల్లా మహాసభలకు ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పి.చాంద్ బాషా, వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు డి.వెంకటేశు సంఘీభావం మద్దతు తెలియజేశారు

# భక్తి ముసుగులో అక్రమాలకు పాల్పడుతున్న అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్

## – సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద బీవైఎస్,అయ్యప్పస్వాముల నిరసన




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణంలో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ రెడ్డప్ప రెడ్డి అన్నదానం పేరిట భక్తులు ఇచ్చే విరాళాలను స్వాహా చేస్తున్నారని,ఆలయంలో అక్రమాలకు పాల్పడుతూ నిరంకుశ ధోరణిలో వెళ్తున్న ఆలయ చైర్మన్ రెడ్డెప్ప రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం బహుజన యువసేన నాయకులు పునీత్ ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో అయ్యప్ప స్వాములు నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా పునీత్ మాట్లాడుతూ భక్తుల పేరిట దోపిడీ చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డెప్ప రెడ్డిపై ఎండోమెంట్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో బహుజన యువసేన ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవోఎం.ఎస్.మురళికి వినతి పత్రంసమర్పి ంచి ఆలయ కమిటీ చైర్మన్ పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం పునీత్, అయ్యప్ప స్వామి భక్తులు మాట్లాడుతూ ఆలయంలో అక్రమాలతో పాటు అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆలయ ఆవరణంలోని నివాసముంటూ ఆలయ ప్రతిష్టను దెబ్బతీస్తున్న చైర్మన్ రెడ్డెప్ప రెడ్డిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆలయానికి వచ్చే భక్తులను అమర్యాదగా మాట్లా డుతూ భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని ఆరోపించారు.ఆలయ నిబంధనలను పాటించని చైర్మన్ వెంటనే ఇంటికి సాగనంపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు హరీష్, చిరంజీవి, సుధాకర్, బాలు, పూర్ణ,అయ్యప్ప స్వాములు హేమంత్,జీవీ నాయుడు, కేశవ,మల్లేనాయక్ పెద్దసంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల జీతాలు పెంచే వరకు మా పోరాటం ఆగదు



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోగత కొన్ని రోజులుగా ఐసిడిఎస్ ఆఫీసు వద్ద జరుగుతున్న సమ్మె విషయం విధితమే. మొదటి నుండి ఈ నిరసనలకు సిటియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ సంఘీభావం వ్యక్తం చేస్తున్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రిఎన్నికలమేనిఫెస్టోలో వాగ్దానం ప్రకారం 1000 రూపాయలుతెలంగాణకంటేఅదనంగాజీతాలు ఇస్తామన్న హామీని అమలు చేయాలనిడిమాండ్‌చేశారు.మాటతప్పనిమడమతిప్పనినాయకులుఅని ముఖ్యమంత్రిఅనిపించుకోవాలంటే,అంగన్వాడీలజీతాలు పెంచాలంటున్నారు

# విద్యుత్ ఉద్యోగుల కార్మికుల ధర్నా



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్ :** స్థానిక కడప విద్యుత్ భవన్ ఎదురుగా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఉద్యోగులు సిఐటియు అనుబంధ సంఘాలైన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ల గౌరవ అధ్యక్షుడు కామనురు శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన ధర్నా నిర్వహించాయి. ఈ ధర్నా సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను ముఖ్యమంత్రి హామీ మేరకు వెంటనే రెగులైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ యాజమాన్యం విద్యుత్ కార్మికుల పట్ల ఉద్యోగుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తుందని కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. డిస్కం ప్రెసిడెంట్ ఎం శివశంకర్ మాట్లాడుతూ యూనియన్లు చేసుకున్న ఒప్పందం మేరకు విద్యుత్ ఉద్యోగులకు వేతన బకాయిలు కరువు బత్యం బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాగసుబ్బయ్య శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలో కొన్ని డివిజన్లలో ఈపీఎఫ్ సరిగా అమలు కావడం లేదని పరిష్కరించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికుల నాయకులు బాలకృష్ణ సురేంద్ర మాట్లాడుతూ మీటర్ రీడర్ల పీస్ వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం యాజమాన్యం దృష్టి సారించాలని పేర్కొన్నారు జిల్లా ఉపాధ్యక్షులు కే. సురేంద్రబాబు మాట్లాడుతూ ఈ ధర్నా కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారం కాకుంటే ఎస్పీడీసీఎల్ ఆఫీస్ వద్ద ఆందోళనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ధర్నా అనంతరం వద్దకు వచ్చి సూపరింటెండింగ ఇంజనీర్ గారు తమ పరిధిలోని సమస్యలు పరిష్కారం చేస్తామని, మిగతా వాటిని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలియజేయడంతో ధర్నా కార్యక్రమాన్ని విరమించారు.ఈ ధర్నా కార్యక్రమం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయబ్ రసూల్ జిల్లా నాయకులు నాగమల్లయ్య రాజంపేట డివిజన్ అధ్యక్షుడు ఎరికల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వెలుగు వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు వితరణ

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె మండలం,కోళ్లబైలు గ్రామ పంచాయతీ అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు వితరణ కార్యక్రమం జరిగింది.సోమవారం స్వర్గీయ మార్పురి వెంకట స్వామి నాయుడు 18వ వర్ధంతిని పురస్కరించుకొని అయన మనవరాలు ఇందిరా మరియు వారి కుటుంబ సభ్యులు కలసి వెలుగు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఇందిరా మాట్లాడుతూ వెలుగు సంస్థ యొక్క సేవలను కొనియాడారు. తనవంతుగా చలికాలంలో వృద్ధులకు దుప్పట్లు ఉపయోగ కరంగా ఉంటాయని అందజేయడం జరిగిందని తెలిపారు.అనంతరం వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి, వెలుగు సిబ్బంది పాల్గొని వితరణ కార్యక్రమం మన వెలుగు సంస్థలో జరిపినందుకు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఏడవ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె : ప్రభుత్వం వెంటనే అంగన్వాడీలతో చర్చలు జరపాలి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్లలో నిఅంబేద్కర్ విగ్రహం ముందు సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న ఏపీ అంగన్వాడివర్కర్లు,హెల్పర్లు, మినీ అంగన్వాడీ వర్కర్ల సమ్మె ఏడో రోజు చేరింది. ఈసందర్భంగా జిల్లాఉపాధ్యక్షులు యన్ భైరవ ప్రసాదు మాట్లాడుతూ. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా పరిపాలిస్తావుందని ఏడు రోజులుగా అంగన్వాడి సెంటర్లు మూసేసి రోడ్డుపైకి వచ్చి సమ్మె చేస్తూ ఉంటే ఈ ప్రభుత్వం ఏమి పట్టించు కోకుండా ఉండడం దుర్మార్గమని, గ్రామీణ ప్రాంతంలో అంగన్వాడీ టీచర్లు చంటి బిడ్డలకు తల్లిపాత్ర వహిస్తూ ఉన్నారని, ఈరోజు గర్భవతుల కు ,బాలింతలకు, అంగన్వాడీలు ఆలనా పాలనా చూసుకుంటూ వాళ్లకు కావలసిన ఆహారం అందించడంలో ముందున్నారని, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వము వచ్చిన తర్వాత బిజెపి విధానాలను తీసుకొని పోతూ ఉండటం దుర్మార్గమన్నారు. అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు అంగన్వాడి టీచర్లు ,హెల్పర్లు, మినీ అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చలు పిలిపించి వాళ్లకి కనీస వేతనాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.వైసీపీలో పెద్ద ఎత్తున దోపిడీ, అవినీతిపరం ఎక్కువైందనీ ఇలాంటి ప్రభుత్వాలు కార్మికుల పక్షాన ఎలా నిలబడతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వైయస్సార్ ప్రభుత్వం అంగన్వాడీలను గౌరవించి చర్చలకు పిలిపించి వాళ్లకి పెన్షన్, గ్రాడ్యుయేట్, జీతాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చలోవిజయవాడఅనే నినాదం తీసుకొని పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా విజయవాడలో అసెంబ్లీ ముట్టడి చేయాల్సింది వస్తుందని వారు డిమాండ్ చేశారు. అనంతరం అంగన్వాడీ వర్కర్లు మరియు హెల్పర్లతో అంబేద్కర్ సర్కిల్ నందు మానవహారంగా ఏర్పడి తమ నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి మేరీవినోదా, దస్తగిరిమ్మ సిఐటియుజిల్లాకమిటీసభ్యులు ఓబులాపురం విజయమ్మరేణుకజ్యోతిమ్మరమాదేవిశ్రీదేవి లక్ష్మీదేవి అంగన్వాడివర్కర్లు హెల్పర్లు మినీ అంగన్వాడి వర్కర్లు సిఐటినాయకులుతెలుగుదేశంకార్యకర్తలు పాల్గొన్నారు



## విద్యుత్ ఉద్యోగుల కార్మికుల ధర్నా : సిఐటియు..

**కడప మేజర్ న్యూస్ :** కడప విద్యుత్ భవన్ ఎదురుగా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఉద్యోగులు సిఐటియు అనుబంధ సంఘాలైన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ల అధ్యక్షుడు కామనురు శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా ధర్నా లో ఆయన మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను ముఖ్యమంత్రి హామీ మేరకు వెంటనే రెగులైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్ చంద్ర శేఖర్ మాట్లా డుతూ యాజ మాన్యం విద్యుత్ కార్మికుల పట్ల ఉద్యో గుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తుందని కాం ట్రాక్టు కార్మికుల ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. డిస్కం ప్రెసిడెంట్ ఎం శివశంకర్ మాట్లాడుతూ యూనియన్లు చేసుకున్న ఒప్పందం మేరకు విద్యుత్ ఉద్యోగులకు వేతన బకాయిలు కరువు బత్యం బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాగసుబ్బయ్య శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలో కొన్ని డివిజన్లలో ఈపీఎఫ్ సరిగా అమలు కావడం లేదని పరిష్కరించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికుల నాయకులు బాలకృష్ణ సురేంద్ర మాట్లాడుతూ మీటర్ రీడర్ల పీస్ వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం యాజమాన్యం దృష్టి సారించాలని పేర్కొన్నారు, జిల్లా ఉపాధ్యక్షులు కే. సురేంద్రబాబు మాట్లాడుతూ ఈ ధర్నా కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారం కాకుంటే ఎస్పీడీసీఎల్ ఆఫీస్ వద్ద ఆందోళనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ధర్నా వద్దకు వచ్చి సూపరింటెండింగ ఇంజనీర్ తమ పరిధిలోని సమస్యలు పరిష్కారం చేస్తామని, మిగతా వాటిని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలియజేయడంతో ధర్నా కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయబ్ రసూల్, జిల్లా నాయకులు నాగమల్లయ్య, రాజంపేట డివిజన్ అధ్యక్షుడు ఎరికల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## యువగలం-నవశకం యాత్రకు తరలిరండి

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలో సోమవారం టిడిపిరాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లా పోలిపల్లిలో 20వ తేదీ మధ్యాహ్నం 02 గంకు ప్రారంభమయ్యే లోకేష్ యువగలం పాదయాత్ర ముగింపు సందర్భంగా జరిగే భారీ బహిరంగ సభకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున విచ్చేసి జయప్రదం చెయ్యాలని ఆయన తెలిపారు. అలాగే నేడు అనగా 19వ తేది ఉదయం 10%ఖు%గంకు తిరుపతి నుంచి స్పెషల్ రైల్లు బయలుదేరుతుంది అని తెలిపారు . ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వ కార్యదర్శి ఎర్రగుడి సురేష్, మాజీ జెడ్పిటిసి కువైట్ శంకర్, పెద్దమండెం మాజీ కన్వీనర్ సిద్దవరం ప్రసాదు, మండల ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, రామాంజలు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎనర్జీ అసిస్టెంట్లకు 100 కింద వేతనాలు ఇవ్వాలి

### – ఆర్డీవోకు ఎనర్జీ ఎంప్లాయీస్ అసోసియేషన్ వినతి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన రాష్ట్రవ్యాప్త ఉద్యమ కార్యాచరణలో భాగంగా సోమవారం మదనపల్లి సబ్ కలెక్టరుకి ఎనర్జీ ఎంప్లాయీస్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు,కో-కన్వీనర్ ముక్తీయార్ తదితరులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 100 మందికిపైగా ఎనర్జీ అసిస్టెంట్లు విద్యుత్ ప్రమాదాలకు గురై చనిపోయారని,మారో 150 మంది శాశ్వత అంగ వైకల్యం పొందారని,అయినా కూడా ఇప్పటికీ తమకి నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అమలు పరచటం లేదన్నారు. సచివాలయంలో తోటి ఉద్యోగులు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు ఉద్యోగం చేస్తున్నారని,తాము మాత్రం 24 గంటలు పని చేస్తున్నామని గుర్తు చేశారు.తాము అందరిలాగే సచివాలయంలో ఉద్యోగం పొందినప్పటికి జీతాలు చెల్లించేది మాత్రం విద్యుత్ శాఖ అని,తమ శ్రమని దోచుకుంటున్నారని ఆరోపించారు.విద్యుత్ శాఖ ఉద్యోగులకి ఇచ్చే ఏఇతర ప్రయోజనాలు తనకు రావటం లేదని, అలాగే సచివాలయం వాళ్ళకి ఇచ్చే ఏ ఇతర ప్రయోజనాలు రాక ఎటూకాని పరిస్థితిలో ఉన్నామని,తమ కుటుంబాలకి భరోసా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం తమ పరిస్థితి నీ అర్థం చేసుకుని,010 కింద వేతనాలు ఇవ్వాలని, లేదా పూర్తిగా విద్యుత్ శాఖ ఉద్యోగులుగా అయిన గుర్తించాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి సుధీర్ బాబు,జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సిరిపురి వాసికి బెస్ట్ నంది అవార్డు



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణానికి చెందిన అణా బంక్ సుబ్బారాయుడు కుమారుడు అణా యూట్యూబ్ ఛానల్ అధినేత, యాక్టర్, యాంకర్, న్యూస్ రీడర్, పల్లా బాల నరసింహులు కు బెస్ట్ నంది అవార్డు ను ప్రముఖ సినీ హీరో సుమన్ చేతుల మీదుగా హైదరాబాద్ లో ని బిర్లా ఆడిటోరియం లో ఆదివారం సాయంత్రం తీసుకున్నారు. ఈ సందర్భంగా బాల నరసింహులుఆనందం వ్యక్తం చేశారు.

## వెండి తీర్థం గిన్నె వితరణ

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి దేవస్థానం నకు సోమవారం ఓ భక్తుడు 130 గ్రాముల వెండి తో చేయబడిన తీర్థంగిన్నెనుఆలయ చైర్మన్ చింతకుంట సుదీ కర్ రెడ్డి పాలక మండలి సభ్యులు పొట్టిపాటి మాధవాచారి ఆలయ ఈవో రమణ ల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా అందజేసిన దాత పేరిట ఆలయ ప్రధాన పూజారి శివ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ పరమశివుని ఆశీస్సులు అందించారు. ఆలయ నిర్వాహకులు భక్తులు ఎండోమెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి అధికారంలోకి రాగానే మదనపల్లె జిల్లా సాకారం

### – తెదేపా రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్

మదనపల్లె,మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడం తొందరలోనే జరుగుతుందని,వెంటనే మదనపల్లి జిల్లా చేయడం జరుగుతుందని చంద్రబాబునాయుడు గతంలో మదనపల్లెకు స్పష్టమైన హామీ ఇచ్చారని, దీనికోసం నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కార్యచరణ చేస్తున్నారని రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగాగా మాట్లాడుతూ ఏపీలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందని ప్రాథమిక హక్కులకు ఈ ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందని ధర్నా చేసుకునే హక్కు నిరసన తెలిపే హక్కు లేకుండా చేసి జగన్మోహన్ రెడ్డి నియంతలాగా పరిపాలిస్తున్నాడని,తెలంగాణ లో కేసీఆర్ ఈ విధంగానే పరిపాలించగా ప్రజలు ఎన్నికలలో తిరస్కరించారని జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యేలకు కూడా అపాయింట్మెంట్ ఇవ్వకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్నాడని పరదాలు కట్టుకొని బయట తిరుగుతున్నాడని, ఎన్నికలలో ఇంకా ఘోరంగా అతనిని ఓడిస్తారని తెలిపారు.మదనపల్లె కోర్టుకు హాజరైన వారిలో అఖిలపక్షం కమిటీకి చెందిన జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ రామదాసు చౌదరి,సిపిఐ పార్టీ మురళి,బాస్ వ్యవస్థాపకులు పీటీఎం శివప్రసాద్,టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్,రాటకొండ మధుబాబు తదితరులు బి.కొత్తకోట పోలీసులు పెట్టిన కేసులో మదనపల్లె కోర్టుకు హాజరైన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు.



## వెలుగు సంస్థలో భోజన వసతి కోసం టి.క్రిష్ణారెడ్డి విరాళం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె మండలం, కోళ్లబైలు పంచాయతీ, అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థకు టి.క్రిష్ణారెడ్డి పెద్దమ్మ స్వర్గీయ టి.సుబ్బమ్మ జ్ఞాపకార్థం వెలుగు సంస్థకు భోజనాల నిమిత్తం విరాళం అందజేయడం జరిగింది. సోమవారం టి.క్రిష్ణారెడ్డి, వారి పెద్దమ్మ స్వర్గీయ టి.సుబ్బమ్మ జ్ఞాపకార్థం, వెలుగు సంస్థలోని దివ్యాంగుల వృద్ధుల కొరకు మధ్యాహ్నం మరియు రాత్రి భోజనాల నిమిత్తం విరాళాన్ని అందజేశారు.మదనపల్లిలోని ఎంఈఓ ఆఫీస్ నందు సీఆర్పీగా విధులు నిర్వహిస్తున్నటువంటి టి.రెడ్డి శేఖర్ ద్వారా వెలుగు సంస్థకు విరాళాన్ని అందజేయడం జరిగిందని ఉదయ్ మోహన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలోటి.క్రిష్ణారెడ్డి,టి.రెడ్డిశేఖర్, ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి,వెలుగు సెక్రటరీ యం.ఉదయమోహన్ రెడ్డి,భాగ్య లక్ష్మి ,ప్రిన్సిపాల్‌పి.లీనాకుమారి,వెలుగుచిన్నారులు,వృద్ధమహిళలు పాల్గొన్నారు .

## కరెంటు షాక్ కొట్టి యువకునికి తీవ్ర గాయాలు



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** స్విచ్ బోర్డులో మరమ్మత్తు పనులు చేస్తున్న యువకునికి కరెంట్ షాక్ కొట్టితీవ్రంగాగాయపడ్డ సంఘటన సోమవారం మదనపల్లిలో జరిగింది. ఇందుకు సంబంధించి బాధ్యతని కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి పట్టణం పుంగనూరు రోడ్డు బసనకోండలో కాపురం ఉంటున్న కే రమేష్ (30) తన ఇంటిలో స్విచ్ బోర్డులో వైర్ కు కరెంటు రాకపోవడంతో మరమ్మతు పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కొట్టి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన కుటుంబీకులు వెంటనే బాధ్యతని చికిత్స నిమిత్తం హుటాహుటిన స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలు కూతున్నాడు. కేసు దర్యాప్తులో ఉందని తాలూకా పోలీసులు తెలిపారు

## అల్ అజిల్ సెలూన్ నీ ప్రారంభించిన టిడిపి నేత వతన్ నిసార్



**రాయచోటి, మేజర్‌న్యూస్:** హెయిర్ స్టైల్, డిఫరెంట్ హెయిర్ స్టైల్ అంటే మీకు ఇష్టమా.. అయితే ఓ సారి ఈ కటిం కృషిగ్స్ పై ఓ లుక్కేయండి అంటూ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి వతన్ నిసార్ అన్నారు. సోమవారం పట్టణములోని సుండుపల్లి రోడ్డు వైపు ఏర్పాటు చేసిన అల్ అజిల్ సెలూన్ నీ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువకులు మహేష్ బాబు, ప్రభాస్, రామ్ చరణ్, అల్లు అర్జున్ లాంటి హీరోల హెయిర్ స్టైల్ చూసి యువకులు ఫ్యాషన్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు.అధునాతనమైన ఫ్యాషన్ పరికరాలతో రాయచోటిలో ఈ సెలూన్ ఏర్పాటు చేయడం ఆనం దంగా ఉంది ఉన్నారు.అనంతరం సెలూన్ కోపరేటర్ నిసార్, సలీం, డాక్టర్ల కు శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు వతన్ సలీం, డాక్టర్ ఫారోజ్అలీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



# విజయవాడలో డిసెంబర్ 22, 23 తేదీలలో కలెక్టర్లకు ఎన్నికల నిర్వహణపై సమావేశం



– రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** డిసెంబర్ 22, 23 తేదీలలో కలెక్టర్లకు ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు.సోమవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ఎలక్టోరల్ రోల్స్ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం – 2024పై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా, అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఎస్పీ కృష్ణారావు, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా అధికారుల సందర్శన ఈనెల 22 మరియు 23 తేదీల్లో విజయవాడలో అందరు కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, పోలీసు సూపరింటెం డెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు తప్పక హాజరు కావాల్సి ఉంటుందన్నారు. 2024 సాధారణ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో వివిధ అంశాలపై కులం కుశంగా చర్చించడం జరుగుతుందన్నారు. ఓటర్ జాబితాకు సంబంధించి అన్ని ఫార్మ్స్ పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ ఈనెల 22 23 తేదీలలో ఎన్నికల నిర్వహణపై విజయవాడలో కలెక్టర్ల సమావేశం నిర్వహించడంజరుగుతుందనిఇందుకు సంబంధి ంచి ఎన్నికల విభాగం అధికారులు నోట్స్ పక్కాగా తయారు చేయాలన్నారు. ఓటర్ల జాబితాకు సంబ ంధించి వచ్చిన ఫామ్స్ పెండింగ్ లేకుండా వెంటనే క్లియర్ చేయాలన్నారు. ఈ ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డీవోలు రాయచోటి, రాజంపేట రంగస్వామి రామకృష్ణారెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.







మహమ్మద్ బాషా అనే వృద్ధుడు నిర్మాణం లో ఉన్న ప్రెస్ క్లబ్ వద్ద నెల రోజులుగా అనాధ ఉన్నాడు.ఈ రోజు అపస్మారక స్థితిలో పడి ఉండగా,దుస్తులు మార్పించి, కటింగ్, సేవింగ్ చేయించి,ఆహారం పెట్టి వైసీపీ నేతఏ పియస్‌సి స్టేట్ డైరెక్టర్ గండి కోట గుల్జార్ బాషా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు.వృద్ధున్ని విచారించగా తన పేరు మహమ్మద్ బాషా అని తన ఇండ్లు బద్వేలు బస్ స్టాండ్ సమీపంలో అని తెలిపాడు.మహమ్మద్ బాషా ను వారి కుటుంబ సభ్యులు తీసుకుని పోతారనే ఆశాభావాన్ని గుల్జార్ బాషా వ్యక్తం చేశారు.

# నాడు నేడు పనుల పరిశీలన

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** ఈనెల 21వ తేదీన సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా ప్రొద్దుటూరు 32వ వార్డులోని శ్రీ ఊటుకూరు ప్రభుత్వ పాఠశాలలో నాడు నేడు కార్యక్రమంలో భాగంగా సుమారు 2 కోట్ల రూపాయలతో నూతన స్కూలు తరగతి గదులను ప్రారంభించనున్న నేపథ్యంలో, తుది దశకు చేరుకున్న పనులను సోమవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, ఆ పాఠశాల ఉపాధ్యాయులుమున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# యువగళం ముగింపు సభను విజయవంతం చేస్తాం..

**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్ర ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని టిడిపి కడప నియోజక వర్గం మాజీ ఇంచార్జి అమీర్ బాబు, సీనియర్ నాయకులు ఆలం ఖాన్ పల్లె లక్ష్మిరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మన్మోహన్ రెడ్డి, జనసేన జిల్లా ఇన్చార్జి సుంకర శ్రీనివాస్, కార్పొరేటర్ ఉమాదేవి లు అన్నారు, ఈ సందర్భంగా విలేక రులతో వారు మాట్లాడుతూ యువగలం ముగింపు కార్యక్రమానికి తండోపతండాలుగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో చీకటి పాలన సాగుతుందని



విమర్శించారు. మంత్రులు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీలకు పదవులు ఉన్నాయి గాని అధికారాలు లేవని తెలిపారు. అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి వ్యక్తిని భరించే స్థితిలో ప్రజలు లేరని పేర్కొన్నారు. మోడీ, కేసీఆర్ మద్దతు, ప్రతిపక్ష పార్టీల ఓట్లు చీలడంతో జగన్మోహన్ రెడ్డికి 151 సీట్లు వచ్చాయని పేర్కొన్నారు. ఈసారి ఓట్లను చీలకుండా చూస్తామని తెలిపారు. అన్ని రకాల చార్జీలు పెంచారని విమర్శించారు. తుఫాన్ బాధితులను ఆదుకోవడంలో సీఎం విఫలమ య్యారని అన్నారు. జన సునామీలో జగన్మోహన్ రెడ్డి కొట్టుకుపోతారని హెచ్చరించారు. కడపలో పదికి పది సీట్లు గెలుస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, జయరామిరెడ్డి, నవీ కోట శీను, నజీర్ అహ్మద్, మామిళ్ళశివ, బీదోళ్ళ స్వర్ణ లత, చిప్పగిరి మీనాక్షి, నిర్మల,చంద్రకళ,మల్లీశ్వరి నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# రాష్ట్ర అభివృద్ధి సీఎం జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యం

– వైయస్సార్సీపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి అక్షయ రెడ్డి..



**కడప మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర కార్య దర్శి అక్షయ రెడ్డి అన్నారు. సోమవారం పెద్ద జరగాలి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ యువజనవిభాగంబలోపేతానికి శక్తివం చన లేకుండా కృషి చేస్తారని తెలిపారు. పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, సాయి రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, షాప్ డైరెక్టర్ బైరెడ్డి సిద్ధారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. నా తండ్రి మాజీ ఎమ్మెల్సీవెంకటశివారెడ్డి రాజకీయ వారసత్వం తో ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింతచేరు వయ్యాలా చూస్తామని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకా లను మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారని చెప్పారు..

# భీమా సాయం అందచేత

**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని స్థానిక అరుంధతినగర్ కు చెందిన చెప్పలి నాగార్జున మృతి చెందాడు కుటుంబానికి వైఎస్ఆర్ ఆరోగ్య భీమా పథకంలో భాగంగా బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు పంపిణీ చేసినట్లు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యంతో కుటుంబ యజమానులు మృతి చెందిన కుటుంబాలకు వైఎస్ఆర్ ఆరోగ్య భీమాద్వారాప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుం టుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ కన్వీనర్ శ్రీనివాసులు,3వ సచివాలయ సంక్షేమసహాయ అధికారి చైతన్య పాల్గొన్నారు.



# ప్రేమ విఫలమైందని యువతి ఆత్మహత్యాయత్నం

**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** ప్రేమ విఫలమైందని ఓ యువతి ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డ సంఘటన సోమవారం మదనపల్లిలో జరిగింది. టూ టౌన్ పోలీసుల కథనం మేరకు.. పట్టణంలోని చంద్రకాలనీలోకాపురం ఉంటున్న వెంకటనారాయణ కుమార్తె శ్వేతావీణ(21) డిగ్రీ వరకు చదువుకుంది. ఈ క్రమంలో స్థానికంగా ఉంటున్న శ్యామ్ ను ప్రేమించింది. అతను పట్టించుకోకుండా బెంగళూరుకు వెళ్లిపోయి స్థిరపడ్డాడు.తనప్రేమవిషయమైపలుమార్లు హెచ్చరించిన అతను పట్టించు కోకపోవడంతో ప్రేమ విఫలమై మోసం చేశాడని ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి బాధ్యతరాలని చికిత్స నిమిత్తం వెంటనే స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించే ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించాలని డాక్టర్లు సూచించడంతో, వారు తిరుపతికి వెళ్లారు. ఘటనపై టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలు...



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** పట్టణంలోని దొరసాని పల్లె రోడ్డు నందు మంగళవారం శ్రీ సివియన్ శిల్క్ శారీ సెంటర్ స్థానిక శాసన సభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, టీవీ ఛానల్ జబర్దస్త్ నటి వర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ మహిళలకు మొదటి వార్షికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. వస్త్ర వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని, నాణ్యత, మన్నిక, మహిళలకు నచ్చే ధరలలో, యజమాన్యం నమ్మకం గా, మర్యాదగా మహిళల యొక్క మనస్సు నచ్చే వెరైటీలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సివి యన్ సిల్క్ శారీ సెంటర్ అధినేత వెంకటేష్. చాన్నా, మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవినాగరాజు,కౌన్సిలర్లు,మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వాలి

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్** : డిగ్రీ విద్యార్థులను ఫీజుల పేరుతో వేధించకుండా హాల్ టికెట్స్ ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డిమాండ్ చేశారు. స్థానిక పట్టణంలో ఉన్న డివైఎఫ్ఐ కార్యాలయంలో మాట్లాడుతూ ఈ నెల 20 వ తేదీ నుండి కడప జిల్లా లో యోగి వేమన యూనివర్సిటీ పరిది లోని డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కాలేజ్ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టలేదని వేధించకుండా హాల్ టికెట్స్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాము, సురేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.



# కూలి పనికి వెళ్లి పాముకాటుతో మృతి



**రాజుపాళెం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని టంగుటూరు గ్రామానికి చెందినసుద్ధపల్లె హసనమ్మ(65) సోమవారం పాముకాటుతో మృతి చెందింది. అందరి కూలీలతో పాటు దువ్వూరు మండలం రాంసాయి నగర్ లోని ఆకుతోటలో ఆకులు వేరుచేసేందుకువెళ్ళింది .అక్కడ పని చేస్తుండగా పాముకాటుకు గురి కావడంతో ఆమెను చికిత్స నిమిత్తం నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రిలోని కేరళ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఆమె భర్త సుబ్బరాయుడు తెలిపారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఆ కుటుంబంలో హసనమ్మ మృతితో విషాదఛాయలు అలుముకున్నాయి